




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 21 | సంచిక : 363 వెల : 4 మంగళవారం 10 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12




- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9నవే తెలంగాణ అవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు..మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం, తెలంగాణ తల్లి

**హైదరాబాద్,డిసెంబర్9:** డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2లో...



## మళ్లీ రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య

- రాజ్యసభకు నామినేటెడ్ చేసిన బీజేపీ పార్టీ

**/హైదరాబాద్,డిసెంబర్9:** బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు.

మిగతా 2లో...

# దొంగలతో రేవంత్ దోస్తీ

- అసెంబ్లీకి వెళ్తే అడుకోవల్సిన అవసరం ఏమిటి
- రాహుల్ గాంధీ అదానీని వ్యతిరేకిస్తే
- ప్రాణాలకు తెగించి రాష్ట్రం సాధించిన మహోన్నతుడు కేసీఆర్
- రేవంత్ సపోర్టు చేస్తాడా..?
- అసెంబ్లీలో రేవంత్ అక్రమాలను ఎండగడతాం : మాజీ మంత్రి కేటీఆర్



**/హైదరాబాద్,డిసెంబర్9:** దొంగ లతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నాడని, అదా నీ, రేవంత్ రెడ్డి ఒక్కటై తెలంగాణ ప్రజాలతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదానీ పట్ల కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. అదానీ, రేవంత్ దోస్తానాను శాసనసభ వేదికగా ఎండగడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులు అర్పించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. "రాష్ట్ర సాధనలో భాగంగా పదవీ త్యాగంతో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైందన్నారు.

మిగతా 2లో...

# ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

- నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం




**న్యూఢిల్లీ,డిసెంబర్9:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్‌గా 2018

మిగతా 2లో...




## రెండో జాబితాను విడుదల చేసిన ఆప్‌పార్టీ

**న్యూఢిల్లీ,డిసెంబర్9:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే 11 మందితో తొలి జాబితాను రిలీజ్ చేసిన అధికార ఆప్.. తాజాగా 20 మంది అభ్యర్థులతో రెండో జాబితాను కూడా విడుదల చేసింది. ఇక ఈ లిస్ట్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా పేరు ఉంది. ఆయన ఈసారి పట్పర్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుం డా.. జంగ్‌పురా నుంచి బరిలోకి దిగనున్నారు. ఇక ఇటీవలే ఆప్‌లో చేరిన ఉపాధ్యాయుడు అవధ్ ఓజాకు పట్పర్‌గంజ్ స్థానాన్ని కేటాయించారు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి.

మిగతా 2లో...

# భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయం

- కశ్మీర్‌ను ప్రవ్యతిరేఖ ఫౌండేషన్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు
- జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు
- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ

**న్యూఢిల్లీ,డిసెంబర్9:** సోనియా గాంధీలపై కేంద్రంలోని అధికార బీజేపీ సంచలన ఆరోప ణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తున్న గ్రూపుతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణాస్త్రాలు సంధించింది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలనే ఆలోచనలకు ఆ సంస్థ మద్దతిస్తోందని, సోరోస్ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకోవడం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రభావాన్ని చూపు తోందని బీజేపీ అభివర్ణించింది. దేశాన్ని అస్థిర పరచాలనుకునే సంస్థలకు కాంగ్రెస్ మద్దతి స్తోందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ ఆదివారం వరుసగా పోస్టులు పెట్టింది.ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌కు (ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్) కో-ప్రెసిడెంట్‌గా ఉన్న సోనియా గాంధీ.. జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం పొందే సంస్థతో సంబంధాలు పెట్టుకున్నారని బీజేపీ ఆరోపించింది. కశ్మీర్‌ను



ప్రత్యేకంగా పరిగణిస్తున్నట్టు ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ ఇదివరకే స్పష్టమైన అభిప్రాయాన్ని తెలిపిందని పేర్కొంది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడంతో జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని బీజేపీ పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు దేశంలో విపక్ష పార్టీతో సోరోస్ ఫౌండేషన్, మీడియా పోర్టల్ ఓసీసీఆర్‌ఫ్ జతకట్టాయని ఎంపీ

మిగతా 2లో...

# సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే...

- తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు - మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

# విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

- పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్



2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

## మూడ్రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

హైదరాబాద్,డిసెంబర్9: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో పర్యటిం చనున్నారు. 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మొదట వ్యక్తి గత పనుల నిమిత్తం రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్ళనున్నారు. ఆ తర్వాత రెండు రోజులు ఢిల్లీలో పర్యటిస్తారు. ఢిల్లీలో తెలం గాణకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల మంత్రులు, అధికారులతో చర్చిస్తారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్టా నంతోనూ ఆయన సమావేశమవుతారు. కేబినెట్ విస్తరణ, నామి నేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై ఢిల్లీ పెద్దలతో చర్చిం చనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీ వరకు వాయిదా పడ్డాయి. పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు కూడా ముఖ్యమంత్రితో ఢిల్లీకి వెళ్లే అవకాశముంది.

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

(మొదటి పేజీ తరువాయి)

12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొన సాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్‌గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16 వరకు వాయిదా

హైదరాబాద్,డిసెంబర్9: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు.

## భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయం

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీని తాను 10 ప్రశ్నలు అడుగుతానని నిషికాంత్ దూబే చెప్పారు. జార్జ్ సోరోస్ తనకు పాత స్నేహితుడని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ బహిరంగంగా అంగీకరించారని, గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

## ఆశా కార్యకర్తల ఆందోళనలో పోలీసుల అత్యుత్సాహం

హైదరాబాద్,డిసెంబర్9: కోఠి డీఎం ఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లి పోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం, తెలంగాణ తల్లి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## దొంగలతో రేవంత్ దోస్తీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన తెలంగాణ మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ దీక్షకు దిగి దేశ రాజకీయ వ్యవస్థను మెడలు వంచిన రోజు, తెలంగాణ ప్రజా కదలికలతో ఢిల్లీ పాలకుల గుండెల్లో గుబులు పుట్టినరోజు డిసెంబర్ 9. దీక్ష ఫలవంతమైన డిసెంబర్ 9న దీక్షా విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులు అర్పించామని, కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన తెలిపారు. దేశ వ్యాప్తంగా అదానీ మంచివాడు కాదని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నదని, కానీ రాష్ట్రంలో మాత్రం అదానీతో రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ తీసుకుంటున్నాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ అదానీపై ఇతర రాష్ట్రాల్లో దుర్మార్గపు ప్రచారం చేస్తుంటే ఇక్కడమాత్రం మంచివాడని అన్నట్లుగా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. అదానీ, రేవంత్ ఒక్కటై తెలంగాణ ప్రజానికంతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడతామన్నారు. గురుకుల, లగచర్లలో గిరిజనుల నుంచి బలవంతంగా భూములు లాక్కొంటున్న విధానాన్ని, రైతన్నల సమస్యలు, నెరవేరని గ్యారంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిన విధానాన్ని, రాష్ట్రంలో నెలకొన్న ప్రతి సమస్యను అసెంబ్లీలో చర్చకు పట్టుబడతామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడిని, ముఖ్యంగా తెలంగాణ తల్లిని మారుస్తానంటున్న రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనను నిరసిస్తూ తెలంగాణ ప్రజల ఆర్తిని రెండు సభల్లో వినిపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

## సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే...

- తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,డిసెంబర్9: సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండేనని.. మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. డిసెంబర్ 9న తెలంగాణా ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ చిహ్నం చర్చ జరుగుతుందని.. తెలంగాణకు అధికారిక గేయం లేదు.. తెలంగాణ సెంటిమెంట్‌కి అనుగుణంగా తమ ప్రభుత్వం రాగానే రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని పొన్నం ప్రభాకర్ వివరించారు. 'తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారికంగా లేదు. అది ఒక పార్టీకి సంబంధించిన అప్లికెటెడ్ తప్ప.. రాష్ట్ర అధికారిక విగ్రహం కాదు. ఈరోజు అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఆవిష్కరించుకుంటున్నం. తెలంగాణకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నాం. ఒక వ్యక్తికి, ఒక కుటుంబానికి పరిమితం కాదు తెలంగాణ తల్లి' అని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. '10 సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లలో, పోలీస్ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందాం. తెలంగాణ ఏర్పడడానికి సోనియా గాంధీ కారణం. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు' అని మంత్రి వివరించారు. 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన వారికి ఈ సభ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నం. రాజకీయంగా తెలంగాణ అంశాన్ని 10 సంవత్సరాలు చూశాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదు. గత 10 సంవత్సరాలుగా ఉద్యోగులను ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగ నాయకులు పదవి విరమణ కాగానే వారికి పదవులు ఇస్తే.. వారు అనుకూలంగా ఉంటారేమో.. కానీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడానికి ఒక కమిటీ వేశారు. అందులో ఒక నిర్ణయం తీసుకున్నాం' అని పొన్నం వ్యాఖ్యానించారు. 'లోకాలిటీ సమస్య ఉంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తం. ఖమ్మం జిల్లాలో వరదలతో చాలా ప్రాంతాలు మునిగి రూ.10 వేల కోట్ల నష్టం జరిగితే.. ముష్టి రూ.400 కోట్లు ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నిధులు తెచ్చుకునేలా ఉండాలి. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి సేవ చేసుకోవాలి. తెలంగాణ తల్లి రూపంలో రాచరికపు పాలన లేకుండా చూశాం. ఒకవైపు అభయ హస్తం.. మరోవైపు పచ్చని పాడి పంటల పచ్చదనం.. ఇది అభివృద్ధికి నిదర్శనం. కిరీటాలు లేకుండా..గ్రామాల్లో కనిపించే గ్రామ వనితలాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది' అని పొన్నం వివరించారు.'తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉండేలా విగ్రహ ఏర్పాటు ఉంటుంది. అందరి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో హామీలు అమలు చేశాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్.. ఇలా ఎన్నో పథకాలు అమలు చేశాం. ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి' అని మంత్రి వెల్లడించారు.

## స్వలాభం కోసం తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం బాధాకరం

- రేవంత్ దుశ్చర్యకు తెలంగాణ కన్నీళ్లు
- ఉద్యమతల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : ఎమ్మెల్సీ కవిత

( /హైదరాబాద్,డిసెంబర్9: తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలిపారు. ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రహదారిలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లి అని చెబుతున్న విగ్రహాన్ని చెరసాలలో ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని చెప్పారు. బతుకును ఆగం చేశారని, బతుకమ్మను మాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలన్నారు.

## విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

- పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్



/హైదరాబాద్,డిసెంబర్9: తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్. ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే%ా% టీజీ బాగుందని వెల్లడించారు.మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంలో హస్తం ఆశీర్వదిస్తుందనే భావించాలన్నారు. సోనియాగాంధీ బర్త్ డే నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని అప్పట్లో పార్లమెంట్‌లో కోరామని గుర్తు చేశారు.

## తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

- 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు




/హైదరాబాద్,డిసెంబర్9:తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి.

# రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి గుండెపోటుతో మృతి



**కొలిమిగుండ్ల:డిసెంబర్ 9,(న్యూస్ 9):** కొలిమిగుండ్ల కు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అందే వెంకటసుబ్బన్న (63 )గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బనగానపల్లి ఆర్టీసీ డిపోలో వెంకట సుబ్బన్న ఏడిసిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ రెండు ఏండ్ల క్రితం పదవీ విరమణ చేశారు. ఇంటిలో మంచం పై పడుకొని ఉన్న సమయంలో గుండెపోటు గురై ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడేది ఎప్పుడో...



**కొలిమిగుండ్ల, డిసెంబర్ 9, ( న్యూస్ 9):** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం వ్యాప్తంగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పేదవాడి ఆకలి తీర్చడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్లు ఖర్చు చేసి ప్రజలకు రేషన్ షాప్ ద్వారా పంపిణీ చేస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం తరలించే వారు మాత్రం గ్రామాలలో ఒక్కో మనిషికి 500 ,600 ,కూలి ఇచ్చి కూలీలను గ్రామాల్లోకి పంపించి ఇండ్ల వద్ద పడి 20 నుండి 25 రూపాయలు ప్రజలకు అత్యాశ చూపి కొనుగోలు చేసి రేషన్ బియ్యాన్ని ఆక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యం తరలిపోతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొని మరొకసారి రేషన్ బియ్యం తరలిపోకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అధికారులను కోరుతున్నారు.ద

# జాతీయ రహదారుల ఆర్బిట్రేషన్ చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- జాతీయ రహదారుల భూ సేకరణ చెల్లింపులు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్**



**పెద్దపల్లి, డిసెంబర్- 09 (న్యూస్ 9):**పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధరణి పెండింగ్ దరఖాస్తులు, జాతీయ రహదారుల భూ సేకరణ చెల్లింపుల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డివిజన్ వారిగా పెండింగ్ ధరణి దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణి వెబ్ సైట్ లో నూతనంగా పెండింగ్ మ్యూటేషన్, పెండింగ్ సక్సెషన్ మొదలగు మాడ్యుల్స్ ను ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నుంచి అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులకు బదలాయించడం జరిగిందని, వీటిని వేగవంతంగా క్లియర్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ఆర్బిట్రేషన్ సంబంధిత రైతులకు వేగవంతంగా చెల్లింపులు చేయాలని, జాతీయ రహదారి నిర్మాణ పనులు త్వరగా గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు నేషనల్ హైవే అథారిటీకి పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు , అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు, రైతులకు చెల్లింపుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**మంథని /పెద్దపల్లి, డిసెంబర్-9 (న్యూస్ 9):**ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు, రైతులకు చెల్లింపుల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బిఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియామకం...



**మంథని /హైదరాబాద్, చేరాలరవీందర్, డిసెంబర్- 09 (న్యూస్ 9)**ప్రస్తుత ఆర్.బి.ఐ గవర్నర్ శక్తి కాంత్ దాస్ స్థానంలో నూతన ఆర్బిఐ గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా పదవి బాధ్యతలు చేపట్టను న్నారు.ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి రేపు డిసెంబర్ 10, 2024 తో పదవీకాలం ముగియ నున్న శక్తికాంత దాస్ స్థానం లో మల్హోత్రా బాధ్యతలు స్వీకరించనున్నారు ఆర్‌బీఐ 26వ గవర్నర్‌గా మల్హోత్రా బాధ్యతలు చేపడతారు.సంజయ్ మల్హోత్రా రాజస్థాన్ కేడర్ కు చెందిన 1990 బ్యాచ్ ఐఏస్ అధికారి. వి నేపథ్యంలో నూతన ఆర్.బి.ఐ గవర్నర్ గా సంజయ్ మల్హోత్రాకు కీలక బాధ్యతలు అప్పగి స్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది, కాగా రేపటి నుంచిఈ పదవిలో కొనసాగుతారు..

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కారించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి,డిసెంబర్ -09 (న్యూస్ 9):**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు, సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను తెలిపారు.పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన బొంత పూజిత సింగరేణి ఓపెన్ క్యాస్ట్ మైనింగ్ క్రింద తమ గ్రామాన్ని తీసుకుందని, తాను తమ అమ్మమ్మ గారి ఊరు తుర్కల మద్దికుంట కు వచ్చి గత ఆరు సంవత్సరాలు గడిపామని, తన పై చదువుల కోసం తనకు ఆదాయ కుల ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని అన్నారు. సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూరు గ్రామానికి చెందిన బి.సతీష్ ఎంపీడీవో కార్యాలయం నందు గల దుకాణ సముదాయం నందు 1 రూమ్ జీవనోపాధి కోసం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సుల్తానాబాద్ ఎంపిడిఓ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన పి. రాజేశం తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, కలెక్టరేట్ హెచ్ విభాగం సూపరింటెండెంట్ జగదీశ్వర్ రావు,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేకూరి కృష్ణంరాజు, సలాది జయప్రకాష్ నారాయణ సేవారత్న పురస్కార అవార్డు గ్రహీతలకు సత్కారం పలువురు అభినందించారు







డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరుజాతీయస్థాయి సేవా రత్న పురస్కారాలు స్వీకరించిన సలాది జయప్రకాశ్ నారాయణ చేకూరి కృష్ణం రాజు లను జనసేన పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ సామాజికవేత్తలు దినోత్సవం సందర్భంగా విజయవాడలో శనివారం జరిగిన మాన్ ఇండియా సోషల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సలాది జయప్రకాశ్ నారాయణ చేకూరి కృష్ణంరాజులకు సేవ రత్న అవార్డులు అందించిన సందర్భంగా సోమవారం జనసేన పార్టీ నాయకులు గారపాటి శ్రీనివాస్ చౌదరి, బైరిశెట్టి రాంబాబు సాలువాలు, పూలమాలతో సత్కరించి అభినందించారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అడుగుజాడల్లో నడుస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జయప్రకాష్ నారాయణ కృష్ణంరాజులు సేవలను గుర్తించడం అభినందనీయమని వారు అన్నారు.

# ఆకుల వారి శ్రీ వెంకట జ్యోతి జ్యూయలర్స్ నూతన షాపు ప్రారంభం





**రావులపాలెం.** ఆకుల వారి నూతన జ్యూయలర్స్ షాపు ప్రారంభం ఆకుల భీమేశ్వరావు ఆకుల రవితేజ ఆధ్వర్యంలో రావులపాలెంలోని మార్కెట్ రోడ్డులో మహాత్మాగాంధీ కాంప్లెక్స్ షాపు నెంబర్ 19లో శ్రీ జ్యోతి హెూటల్స్ వారి శ్రీ వెంకట జ్యూయలర్స్ నూతన బంగారు షాపును ఆదివారం నాడు ప్రారంభిచారు
శ్రీ వెంకట్ జ్యోతి జ్యుయలర్స్ (బంగారు షాపు )ను కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ చేతులు మీదుగా ఉదయం 9 :36 నిముషాలకు నక్లీస్ జ్యూయలర్స్ నూతన వ్యాపారాన్ని ప్రారంభోత్సవం చేశారు కాపు ఉద్యమనేత తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ బ్యాంక్ లాకర్ని ప్రారంభించారు కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు పాల్గొని వ్యాపారం అభివృద్ధి చెందాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో. జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణ.మందపల్లి మందేశ్వరస్వామివారి దేవస్థానం మాజీ చైర్మన్ చింతం విజయకృష్ణ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు

# మంథని లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మంథని, డిసెంబర్ -09 (న్యూస్ 9):**రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల మరియు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ ఆధ్వర్యంలో మంథని



పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ,పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,ప్రచార కమిటీ చైర్మన్ ఒద్నల శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లాడుతూ....ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా,ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా అన్నింటినీ తట్టుకుని.. సోనియా గాంధీ గారు తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారుల 60 సంవత్సరాల ఆకాంక్షను నెరవేర్చారనీ కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ నిజమైన తెలంగాణ తల్లి అని,ఆనాడు అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు బిల్లును ప్రవేశపెట్టి పార్లమెంటుకు పంపించడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బండారి ప్రసాద్, మంథని సురేష్, పార్వతి కిరణ్ పటేల్, మండల,మున్సిపల్, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ సిఐ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మంథని మండల సియం కప్ టోర్నమెంట్...

**- మంథని ఎంపీడీవో ఏ. పూర్ణచందర్ రావు**



**మంథని / పెద్దపల్లి, డిసెంబర్-09 (న్యూస్ 9):** మంథని మండల పరిధిలోని గ్రామపంచాయితీ క్రీడాకారులకు సీఎం కప్ టోర్నమెంట్ 11-12-2024 రోజున నిర్వహించబడునని ఎంపీడీవో ఏ.పూర్ణచంద్రరావు సోమవారం (9 .12 .2024) అధ్యక్షతన జరిగినటువంటి సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీల వారీగా కబడ్డీ, కోకో మరియు వాలీబాల్ క్రీడలపోటీలు నిర్వహించబడునని తెలియజేశారు. పై క్రీడలలో పాల్గొనదచిన క్రీడాకారులు ఆధార్ కార్డు ,ఫోటో మరియు అప్లికేషన్ ఫారాలతో గ్రామకార్యదర్శి ద్వారా పోటీలలో పాల్గొనాలని తెలియజేశారు. ఇక్కడ గెలుపొందినటువంటి క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొనుటకు పంపబడతారు. అదేవిధంగా వ్యక్తిగత అంశాలైన జూడో, బాక్సింగ్మరియు అథ్లెటిక్స్ఇలాంటి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు వ్యక్తిగతంగా 11వ తారీఖు రోజు మంథని గ్రౌండ్ లో రిపోర్టు చేయవలసిందిగా తెలియజేసినారు.

# అంతరాష్ట్ర కరాటే పోటీలో మంథని విద్యార్థుల ప్రతిభ...

**- కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య...**





**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -09 (న్యూస్ 9):** హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీలో అంతరాష్ట్ర కరాటే పోటీలు ఆదివారం జరిగినవి. ఈ పోటీల్లో కరాటే శిక్షకులు రాష్ట్రరిఫ్రీ కమిషన్ సభ్యులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ సిటోర్ యు కరాటే విద్యార్థులు కథ మరియు కుమితి సబ్ జూనియర్స్ మరియు క్యాండిడేట్ విభాగాల్లో బంగారు వెండి కాంస్య పథకాలు సాధించారు పథకాలు సాధించిన వారు... బంగారు పథకాలు సాధించిన వారు అట్టెం రాఘవ, సుంకరి భరద్వాజ్, పి సూర్య ప్రియ కావేటి సంజయ్, బండారి మణికంఠ, బెజ్జంకి అక్షయ కీర్తన్ వెండి పతకం సాధించిన వారు జడగల మనశ్విని కాంస్య పథకాలు సాధించిన వారు పోగుల శివ శాకిత్, మారేడికొండ రిషి, వి అద్వైతీ పథకాలు సాధించారు పథకాలు సాధించిన వారిని జపాన్ సితోర్ యు కరాటే జాతీయ ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి పాపయ్య, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మాద సంపత్, బాబురావు ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్, జడగల శివాని,మెట్టు హాసిని, కావేటి శివ గణేష్ లు అభినందించారు.

# ఉన్నత విద్య కోసం బాలికలు దరఖాస్తు సమర్పించాలి

**కోఆర్డినేటర్ దయా అరుణ**




**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -09 (న్యూస్ 9):**మంథని పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ క్యాంపులో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ విద్యా వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించి




చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలియజేసి హాజరైన వారిలో ఉత్సాహవంతులైన మహిళా విద్యార్థినిల నుండి ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తులను స్వీకరించడం జరిగింది, ఇంకా ఎవరైనా పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మధ్యలోనే విద్యను మానేసిన వారికి తిరిగి ఉన్నత విద్యను కొనసాగించడం కొరకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని చదువుకోవాలని ఆసక్తి కలిగిన విద్యార్థిని లు ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తు చేసుకోవాలనుకున్న విద్యార్థినిలు దరఖాస్తు తో పాటు గతంలో చదివిన విద్యార్హత సర్టిఫికెట్స్ టి.సి కుల దృవీకరణ పత్రం ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సుమలత, మంథని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కుమార్, సాధికారత కేంద్ర ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య రాణి, అంగన్వాడీ సూపర్వైజర్ రజిత, ముస్త్యాల అంగన్వాడీ టీచర్ నాగమణి, విద్యార్థినీలు వారి తల్లితండ్రులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీకి వాయిదా



**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటనపై సభ్యులు మాట్లాడిన తర్వాత సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు నిప్పులు చెరిగారు. అక్రమ అరెస్టులపై మండిపడ్డారు. అదానీ రేవంత్ దోస్తానాపై ప్రశ్నిస్తామనే భయంతోనే తమను అడ్డుకుంటున్నారని, సభకు రానివ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

# ఇంట్లో పేలుడు.. ముగ్గురు మృతి, పలువురికి గాయాలు



**కోల్‌కతా:** ఒక ఇంట్లో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. ఈ సంఘటనలో ముగ్గురు మరణించారు. పలువురు గాయపడ్డారు. ఆ ఇంట్లో బాంబులు తయారు చేస్తుండగా ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి ఖయర్తాలా ప్రాంతంలోని ఒక ఇంట్లో దేశీయ బాంబులు పేలాయి. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు కూలిపోయింది. రాత్రి వేళ పేలుడు శబ్దం విని స్థానికులు భయాందోళన చెందారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ పేలుడులో ముగ్గురు మరణించగా పలువురు గాయపడినట్లు తెలిపారు. మృతులను మామున్ మొల్లా, సకీరుల్ సర్కార్, ముస్తాకిన్ షేక్‌గా గుర్తించినట్లు చెప్పారు. మామున్ మొల్లా ఇంట్లో దేశీయ బాంబులు తయారు చేస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాంబులు పేలడంతో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు భావిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ తల్లి విగ్రహావిష్కరణ జరుగుతుంది.. ఎమ్మెల్సీ వాణిదేవి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** ఈరోజు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కాదు.. కాంగ్రెస్ పార్టీ తల్లి విగ్రహావిష్కరణ జరుగుతుంది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ వాణిదేవీ తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. తెలంగాణ తల్లి మన అస్తిత్వం చాటేలా ఉండాలి, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ అలా లేదు. బీదగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు%ొ% బీదగా ఉండాలని ఎవరు కొరుకోరు. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లిని చూడగానే దండం పెట్టుకునేలా శిల్పి రూపొందించారు అని వాణిదేవీ గుర్తు చేశారు. శిల్పా శాస్త్రం ప్రకారం ఉండాల్సిన లక్షణాలు అన్నీ కేసీఆర్ హయాంలో రూపొందిన విగ్రహంలో ఉన్నాయి. బీదరికం ఉట్టిపడేలా తెలంగాణ తల్లి ఉండాలా..? కోహినూరు వజ్రం లభించిన ఈ నేలలో తెలంగాణ తల్లికి కిరీటం ఉండకూడదా..? తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ.. తెలంగాణ తల్లికి రత్నాలు ఉండకూడదా..? కేసీఆర్ మీద అక్కసుతోనే తెలంగాణ విగ్రహం మార్చారు. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లా..?. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహం ఉండడం అంటే మహిళను అవమానించడమే. ఇది తెలంగాణ తల్లి విగ్రహం కాదు.. కాంగ్రెస్ పార్టీ తల్లి విగ్రహం అని వాణిదేవీ పేర్కొన్నారు.

# గ్రూప్-2 హాల్ టికెట్స్ విడుదల..




**హైదరాబాద్ :** ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహించబోయే గ్రూప్–2 రాతపరీక్షలకు సంబంధించి హాల్ టికెట్స్ విడుదలయ్యాయి. గ్రూప్–2 హాల్ టికెట్లు నేటి నుంచి 15వ తేదీ ఉదయం 9 గంటల వరకు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనున్నాయి. టీజీపీఎస్సీ ఐడీ, పుట్టిన తేదీతో అభ్యర్థులు హాల్ టికెట్స్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. పేపర్ 1( జనరల్ స్టడీస్ జనరల్ ఎబిలిటీస్) పరీక్షను డిసెంబర్ 15వ తేదీ మొదటి సెషన్‌లో, పేపర్ 2 ( హిస్టరీ, పాలిటీ, సొసైటీ) పరీక్షను రెండో సెషన్‌లో నిర్వహించనున్నారు. పేపర్ 3 (ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్) పరీక్షను 16వ తేదీ మొదటి సెషన్‌లో, పేపర్ 4 ( తెలంగాణ ఉద్యమం మరియు రాష్ట్ర అవతరణ) రెండో సెషన్‌లో నిర్వహించనున్నారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, రెండో సెషన్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. నిజానికి ఆగస్టు 7, 8వ తేదీల్లోనే గ్రూప్ 2 పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షల మధ్య వారం రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో వారి డిమాండ్‌కు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసింది.

# రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ఏపీ నుంచి ఆర్.కృష్ణయ్యకు అవకాశం



**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడు రాష్ట్రాలకు సంబంధించి అభ్యర్థులను బీజేపీ ప్రకటి ంచిం దిఆంధ్రప్రదేశ్, హర్యాణా, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించి అభ్యర్థులను కమలం పార్టీ సోమవారం ప్రకటించింది. ఏపీ నుంచి ఆర్. కృష్ణయ్య అవకాశం కల్పించింది. గతంలో వైసీపీ నుంచి ఆయన రాజ్యసభకు ఎన్నికై ఇటీవలే రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు బీజేపీ తరపున పెద్దల సభకు ఆయనకు అవకాశం వచ్చింది. ఇక హర్యాణా నుంచి రేఖా శర్మ, ఒడిశానుంచి సుజీత్ కుమార్‌ను అభ్యర్థులుగా ప్రకటించింది.

# రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!

**హైదరాబాద్ :** సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది. నిమ్మరసం.. అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని



నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.
సోంపు గింజలు.. ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది. చల్లని పాలు..
వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

## ఫిబ్రవరి 19 నుంచి శ్రీశైలం మల్లన్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..

# ఏర్పాట్లను పరిశీలించిన ఈవో

**హైదరాబాద్ :** ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాలకు శ్రీశైలం దేవస్థానం ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా ఏర్పాట్లపై ఈవో సంబంధిత అధికారులతో కలిసి కైలాసద్వారం, హటకేశ్వరం, క్యూకాంప్లెక్స్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అటవీశాఖ సహకారంతో భీమునికొలను మెట్లమార్గం, కైలాస ద్వారం వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులు వీలైనంత చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. రహదారి గ్రావెల్ పనులు సైతం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కైలాసద్వారం వద్ద చలువపందిళ్లు, తాత్కాలిక షెడ్లు, మంచినీటి వసతి, తాత్కాలిక విద్యుద్దీకరణ తదితర ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి 19న ఉత్సవాలు మొదలవునున్నా.. పాదయాత్రగా వచ్చే భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి వస్తారన్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి తొలివారం వరకే పనులన్నీ పూర్తవ్వాలని చెప్పారు.



అలాగే అన్నదానం చేసే భక్తబృందాలకు దేవస్థానం తరఫున సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అక్కడ దాతలు అన్నదానాన్ని ప్రారంభించే వరకు భక్తుల రద్దీ మేరకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టాలని సూచించారు. ఉత్సవం జరిగే రోజుల్లో ఆయా ప్రదేశాల్లో పరిశుభ్రత, పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. ఉత్సవాల సమయంలో వైద్యారోగ్యశాఖ సమన్వయంతో వైద్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హటకేశ్వరం ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలోని ఉద్యానవనంలో దేవతా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఆ తర్వాత క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లను పరిశీలించారు, కంపార్ట్‌మెంట్లలో ఫ్లోరింగ్‌లో ఎలాంటి పగుళ్లు లేకుండా చూడాలని.. అవసరమైన చోట్ల మరమ్మతులు చేయాలని ఆదేశించారు. క్యూకాంప్లెక్సులో మరిన్ని శౌచాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటికప్పుడు నీరు సరఫరా జరగేలా చూడాలని చెప్పారు. ఇక శ్రీశైలం దేవస్థానం ప్రసారం చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను తిలకించేందుకు వీలుగా క్యూ కాంప్లెక్స్‌లలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. క్యూ కాంప్లెక్స్‌లో తొక్కిసలాట జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసుల సహాయ సహకారాలు తీసుకోవాలని చెప్పారు. ఈవో వెంట ఎఫ్ఆర్వో సుభాష్‌రెడ్డితో పాటు దేవస్థానం ఉన్నారు.

# నోయిడా ఎయిర్‌పోర్ట్‌లో రన్‌వేపై విజయవంతంగా విమానం ల్యాండింగ్..!



**హైదరాబాద్ :** నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేపై తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. సోమవారం మధ్యాహ్నం 1.31 గంటల సమయంలో ఎయిర్‌పోర్ట్‌లోని రన్ వేపై విమానాన్ని ల్యాండ్ చేసిన చరిత్ర సృష్టించింది. ఢిల్లీ నుంచి తొలి వాణిజ్య విమానం కేవలం పది నిమిషాల్లోనే నోయిడా ఎయిర్‌పోర్ట్‌లోని ఫ్లయింగ్ జోన్‌కు చేరుకున్నది. ఒకటిన్నర గంటల పాటు విమానాశ్రయం చుట్టూ చక్కర్లు కొట్టింది. సక్సెస్‌ఫుల్‌గా ఫ్లైట్ ల్యాండింగ్‌తో రెండున్నర దశాబ్దాల ప్రయ ంత్నాల తర్వాత విమానాశ్రయ చరిత్రలో మరో విజయం నమో దైంది. ఈ సందర్భంగా విమానానికి వాటర్ కెనన్‌లతో సెలూ ్యట్ చేశారు. ఇండిగోకు చెందిన ఏ320 విమానం రన్‌వేపై విజయవంతంగా ల్యాండ్ అయిన సందర్భంలో ప్రభుత్వ సీనియర్ అధికారులతో పాటు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి సైతం ఉన్నారు. నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రన్‌వే ట్రయల్‌కు డీజీసీఏ డిసెంబర్ 15 వరకు డెడ్‌లైన్ విధించింది. అంతకు ముందు ట్రయల్ రన్‌కు నవంబర్ 30న నిర్ణయించగా.. డీజీసీఏ తనిఖీల నేపథ్యంలో గడువును పొడిగి ంచారు. విమానాశ్రయంలో క్యాట్–1, క్యాట్–3 డివైజెస్‌ను అమర్చారు. దాంతో పొగమంచులో విమానం ఎత్తు, విజిబులిటీ గురించిన సమాచారాన్ని అందిస్తాయి. ఎయిర్‌పోర్ట్‌లో ఇన్‌స్ట్రు మెంట్ ల్యాండింగ్ సిస్టమ్ సైతం ఇన్‌స్టాల్ చేశారు. విమానం బీచ్ కింగ్ ఎయిర్ 360 ఈఆర్ ద్వారా అక్టోబర్ 10 నుంచి 14 వరకు పరీక్షించారు. దట్టమైన పొగమంచు, చీకట్లో కూడా విమానాలను ల్యాండ్ సులభంగా చేసేందుకు వీలుంటుంది. విమానాశ్రయంలో 3900 మీటర్ల పొడవు, 60 మీటర్ల వెడెల్పుతో తొలి రన్‌వే పూర్తయ్యింది. రన్‌వేపై మార్కింగ్, లైటింగ్ పనులు పూర్తయ్యాయి. నోయిడా విమానాశ్రయం తొలి దశలో 1,334 హెక్టార్లలో నిర్మిస్తున్నారు. సంవత్సరానికి 1.2కోట్ల మంది ఇక్కడి నుంచి రాకపోకలు సాగించేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఈ విమానా శయాన్ని నాలుగు దశల్లో విస్తరిస్తారు. 2050 నాటికి పూరి ్తస్థాయిలో అందుబాటులోకి వస్తే 7కోట్ల మంది సేవలు అంది స్తుంది. త్వరలోనే ఈ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు.

# మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరుడే, తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు- రూ.30 లక్షల జరిమానా

**హైదరాబాద్ :** వేములవాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేశ్ కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని హైకోర్టు నిర్ధారించింది. పౌరసత్వం కేసులో దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కు రూ. 30 లక్షల జరిమానా విధించింది. రూ. 25 లక్షలు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు చెల్లించాలని, మరో రూ. 5 లక్షలు హైకోర్టు న్యాయసేవాధికార సంస్థకు చెల్లించాలని ధర్మాసనం ఆదేశించింది. నెలలోపు జరిమానా చెల్లించాలని స్పష్టం చేసింది. చెన్నమనేని జర్మనీ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని కోర్టు తీర్పు ఇచ్చింది. తప్పుడు పత్రాలతో గత 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించారని వ్యాఖ్యానించింది. తప్పుడు సమాచారంతో చెన్నమనేని రమేశ్ ఎన్నికల్లో పోటీ చేశారని కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ గతంలో



హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రమేశ్ వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు గెలుపొందారు. 2009లో తెలుగుదేశం పార్టీ నుంచి, ఆ తర్వాత ఉపఎన్నికతో కలిపి 2010 నుంచి 2018 వరకు మూడుసార్లు విజయం సాధించారు. చట్టం ప్రకారం భారతీయ పౌరులు కాని వారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు లేదా ఓటు వేసేందుకు అవకాశం లేదు. మాజీ ఎమ్మెల్యే రమేశ్ జర్మన్ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉన్నారని, అది 2023 వరకు చెల్లుబాటులో ఉందని 2020లో కేంద్రం తెలంగాణ హైకోర్టుకు తెలియజేసింది. అయితే రమేశ్ తన దరఖాస్తులో వాస్తవాలను దాచిపెట్టిన కారణంగా భారతీయ పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. రమేశ్ తప్పుడు పత్రాలతో భారత ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ హైకోర్టుకు తెలిపింది. హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలను సవాల్ చేస్తూ రమేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జర్మన్ పాస్‌పోర్ట్ సరెండర్‌కు సంబంధించిన వివరాలను, జర్మన్ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు రుజువు చేస్తూ అఫిడవిట్‌ను దాఖలు చేయమని హైకోర్టు రమేశ్ ను ఆదేశించింది. ఈ కారణంతో 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రమేశ్ ఉపఎన్నిక విజయాన్ని రద్దు చేసింది.

# రోజూ ఉదయం మొలకెత్తిన పెసలను తినాలి.. ఎందుకో తెలుసా..?

**హైదరాబాద్ :** రోజూ ఉదయం మనం అనేక రకాల బ్రేక్‌ఫాస్ట్‌లను తింటుంటాం. ఇడ్లీ, దోశ, పూరీ ఇలా వెరైటీ టిఫిన్లను తింటాం. అయితే బ్రేక్‌ఫాస్ట్‌తోపాటు పలు ఆరోగ్యవంతమైన ఆహారాలను తినాల్సి ఉంటుంది. దీంతో మనం అధికంగా ప్రయోజనాలను పొందవచ్చు. రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఆరోగ్యవంతమైన ఆహారాలను తింటే పోషణ లభించడమే కాదు, శరీరానికి శక్తి అందుతుంది. దీంతో రోజంతా ఉత్సాహంగా, యాక్టివ్‌గా ఉంటారు. అలాగే రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇక ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో కలిపి తినాల్సిన ఆరోగ్యవంతమైన ఆహారాల్లో మొలకెత్తిన పెసలు కూడా ఒకటి. వీటినే మొలకలు అని కూడా అంటారు. వీటిని ఉదయం తింటే ఎంతో మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పోష కాలు..రోజూ ఉదయం మొలకెత్తిన పెసలను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. ఈ పెసలను తింటే వృక్ష సంబం ధమైన ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి కండరాల నిర్మా ణానికి, మరమ్మత్తులకు ఎంతగానో దోహదపడతాయి. ఉద యం మొలకలను తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా, యాక ్టివ్‌గా ఉండవచ్చు. ఉత్తేజంగా పనిచేస్తారు. బద్ధకం లేకుండా ఉంటుంది. ఎంత పనిచేసినా అలసిపోరు. పెసలను తినడం వల్ల పలు ఎంజైమ్‌లు



మన శరీరంలో ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. దీంతో మన శరీరం పోషకాలను సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. రోజూ సుఖ విరేచనం కలుగుతుంది. పెసలను తింటే అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి కూడా బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది.విటమిన్ సి.. పెసలలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు. రోగాలు రాకుండా ఉంటాయి. పెసలలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. పెసలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు నియంత్రణలో ఉండాలనుకునే వారు పెసలను ఆహారంలో భాగం చేసుకోవాలి. పెసలను రోజూ తినడం వల్ల బరువు తగ్గుతారు. అలాగే శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి.కొలెస్ట్రాల్ స్థాయిలు..పెసలలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. పెసలలో ఉండే పొటాషియం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో రక్త సరఫరా నియంత్రణలోకి వస్తుంది. బీపీ తగ్గుతు ంది. హృదయ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మొలకెత్తిన పెసల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. కనుక షుగర్ ఉన్నవారికి ఇవి బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. వీటిని తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదు పులో ఉంటుంది. మధుమేహం ఉన్నవారు రోజూ మొలకలను తింటుంటే షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయవచ్చు. మొలకలను తినడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. దీంతో రోగాలు రాక ుండా ఉంటాయి.

# గ్రూప్-2 హాల్ టికెట్‌పై అభ్యర్థి ఫొటో తప్పనిసరి.. నిబంధనలు ఇవే..!

**హైదరాబాద్ :** ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-2 ఎగ్జామ్స్‌కు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ రెండు రోజుల్లో రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్లపై పాస్ పోర్ట్ సైజ్ ఫొటోను అతికించుకోవాలి. లేని యెడల సదరు అభ్యర్థిని పరీక్షకు అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.
అభ్యర్థులు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్‌ను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఇక ప్రభుత్వంచే జారీ చేయబడ్డ గుర్తింపు కార్డును పరీక్షా కేంద్రం వద్ద చూపిస్తేనే అనుమతించనున్నారు. పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ, ఆధార్ కార్డు, గవర్నమెంట్ ఎంప్లాయ్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్‌ను గుర్తింపు కార్డు కింద పరిగణించనున్నారు.ఇక ఉదయం సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్‌కు 1.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మార్నింగ్ సెషన్‌కు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌కు 2.30 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేయనున్నారు. అంటే పరీక్ష ప్రారంభానికి అర గంట ముందే గేట్లు క్లోజ్ చేయనున్నారు. ఆ తర్వాత ఎవరికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు.క్యాలికులేటర్స్, పేజర్స్, సెల్ ఫోన్స్, ట్యాబ్లెట్స్, పెన్ డ్రైవ్‌లు, సెల్ ఫోన్స్, బ్లూ టూత్ డివైజెస్, వాచ్, మ్యాథమేటికల్ టేబుల్స్, లాగ్ బుక్స్, లాగ్ టేబుల్స్, వాలెట్స్, హ్యాండ్ బ్యాగ్స్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, జ్యువెలరీ(మంగళసూత్రం, గాజులకు అనుమతి ఉంది)



వంటి వస్తువులకు అనుమతి లేదు. షూ ధరించిన అభ్యర్థులకు అనుమతి లేదు.

# పదేళ్లుగా అవినీతిపై ఒంటరి పోరు, వరంగల్ యువకుడి వినూత్న కార్యక్రమాలు

**హైదరాబాద్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని కావాలన్నా ఇప్పుడు లంచాలతోనే ఎక్కువ పని! కొందరు ఆఫీసర్లు సంతకం పెట్టాలన్నా.. మన ఫైల్ ముందుకు కదలాలన్నా చేతులు తడపక తప్పని పరిస్థితి. ఇటీవల అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడుతున్న అధికారుల ఉదంతాలే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తుండగా.. సమాజంలో అవినీతిని రూపుమాపేందుకు వరంగల్ కు చెందిన ఓ యువకుడు దాదాపు పది సంవత్సరాల నుంచి ఒంటరి పోరు చేస్తున్నాడు.'జ్వాలా' అవినీతి నిరోధక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, దాని ఆధ్వర్యంలో లంచాలను నిర్మూలించాలనే ఉద్దేశంతో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. లోక్ సత్తా ఉద్యమ సంస్థతో కలిసి ఏటా అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు నిజాయితీగా విధులు నిర్వర్తించే అధికారులను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాడు. ఒక్కో సంవత్సరం ఒక్కో విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవినీతి నిర్మూలనకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాడు.పదేళ్లుగా అవినీతిపై యుద్ధంవరంగల్ జిల్లా ఆరెపల్లి గ్రామానికి చెందిన సుంకరి ప్రశాంత్.. పీజీ వరకు చదివాడు. వ్యక్తిగతం సమాజ సేవ పట్ల ఆసక్తి కలిగిన ఆయన.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, లంచగొండితనాన్ని కొన్ని సందర్భాల్లో స్వయంగా ఎదుర్కొన్నాడు. ఆ తరువాత అవినీతిపై పోరు నడిపించడానికి నిర్ణయించుకుని, 'జ్వాలా' పేరున అవినీతి వ్యతిరేక స్వచ్ఛంద సంస్థను స్థాపించాడు. తన



స్నేహితులు, సన్నిహితులతో కలిసి ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న నిర్వహించే అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని వినూత్న రీతిలో నిర్వహిస్తున్నాడు. ముందుగా హనుమకొండ వేయి స్తంభాల గుడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఎన్సీసీ క్యాడెట్ల సహాయంతో ర్యాలీ నిర్వహించడంతో పాటు అవినీతికి వ్యతిరేకంగా ప్లకార్డులు కూడా ప్రదర్శిస్తుంటాడు.ఒక్కో ఏడాది.. ఒక్కోలా..అవినీతిపై యుద్ధం చేస్తున్న సుంకరి ప్రశాంత్.. ఇదివరకు అవినీతికి పాల్పడిన అధికారులను పట్టించిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాగా అవినీతికి పాల్పడుతున్న అధికారుల్లో పరివర్తన రావడంతో పాటు లంచగొండి తనాన్ని నిర్మూలించేందుకు జనాల్లో అవగాహన తీసుకొచ్చేందుకు ప్రశాంత్ ఏటా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. మూ డేళ్ల కిందట అవినీతికి పాల్పడుతున్న అధికారుల వేషం వేయించి గాడిదలతో ఊరేగింపు నిర్వహించాడు. ఆ తరువాత లంచం తీసుకోకుండా, ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న అధికారులను వరంగల్ కు రప్పించి, వారిని గుర్రాలపై ఊరే గించి సన్మానించాడు. ఎన్పీడీసీఎల్ లో ఏడీఈ గా పని చేస్తున్న పొడేటి అశోక్ తాను లంచం తీసుకోకుండా సేవలం దిస్తుండటం, తన ఆఫీస్ లో కూడా లంచం ఇవ్వొద్దు అంటూ బోర్డులు ఏర్పాటు చేసుకుని మరీ విధులు నిర్వర్తిస్తుండటంతో ఆయనను పిలిపించి సన్మాన కార్యక్రమాలు నిర్వహించాడు. అంతేగాకుండా గతంలో సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో ఏఆర్ఐగా పని చేసిన సీహెచ్.నరసయ్య కూడా పైసా లంచం తీసుకోకుండా పనులు చేస్తుండటంతో విషయం తెలుసుకున్న ప్రశాంత్.. ఆయనను కూడా సన్మానించాడు.ఆసుపత్రిలో రోగిలా నీతి.. బాడీ బిల్డర్ లా అవినీతిఏటా మాదిరిగానే ఈసారి కూడా అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రశాంత్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించాడు. నీతి నిజాయితీ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంటే.. అవినీతి, అక్రమాలు బాడీ బిల్డర్ గా రోజురోజుకు ముదిరి పోతున్నాయనే డిఫరెంట్ కాన్సెప్ట్ తో వేయిస్తంభాల గుడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించాడు. ఇందుకు ఒక వ్యక్తికి నీతి, నిజాయితీ అనే పేరు పెట్టి, అంబులెన్స్ లో వెంటిలేటర్ పై చికిత్స అందిస్తూ.. అవినీతి, అక్రమాలను సూచించే బాడీ బిల్డర్లతో నగరంలో ర్యాలీ నిర్వహి ంచాడు. వినూత్నంగా ర్యాలీ నిర్వహించడంతో వాహనదారులు, రాకపోకలు సాగించే ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జ్వాలా అవినీతి వ్యతిరేక ఏలుతోందన్నారు.

# పేరుకే గోశాల వేములవాడ రాజన్న కోడెలను తరలించేది కబేళాలకు!



**హైదరాబాద్ :** వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆగస్టు 12న 60 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయ ఈవో అప్పగించారు. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించినట్టు తెలుస్తోంది. దీంతో మంత్రి కొండా సురేఖ సిఫార్సుతో రాజన్న ఆలయ కోడెలు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వస్తున్నాయి.ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఫారసుతో తెచ్చిన 60 కోడెల్లో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగిలిన వాటి గురించి ఆరాతీయగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు గోశాల నిర్వాహకుడు వీటి రాజన్న కోడెల గురించి పొంతన లేని సమాధానాలు చెప్పడం అనుమానాలను పెంచుతోంది. గోశాల ముసుగులో గోవులను కబేళాలకు తరలిస్తున్నట్టు అతనిపై ఆరోపణలు వస్తున్నాయి.అసలు ఏం జరిగింది..గీసుకొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబుకు వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన 60 కోడెలను ఇచ్చారు. కానీ.. అతను చెప్పిన గోశాలలో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగతా గోవులను విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన గతేడాది ఫిబ్రవరి 1న తమ కుటుంబ సభ్యుల పేరుతో రాజేశ్వర సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలుస్తోంది.గీసుకొండ మండలం గట్టుకింది పల్లెలో డీబీఎం-38 సబ్ కెనాల్ పక్కన నాలుగు నెలల కిందట చిన్నపాక వేశారు. అందులోనే చిన్న గోశాల ఏర్పాటు చేశారు. తర్వాత వేములవాడ ఆలయం నుంచి 60 కోడెలను తీసుకొచ్చారు. అందులో 49 కోడెలను అమ్ముకున్నారని.. విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామంలో.. మంద స్వామి, రాంబాబు కలిసి ఐదేళ్ల కిందట హనుమాన్ గోశాలను నిర్వహించారు. పలు ఆలయాల నుంచి గోవులను తీసుకొచ్చి సంరక్షణ పేరిట వీరు కబేళాలకు విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబేళాలకు అమ్ముతుండగా తాము అడ్డు కుని పోలీసులకు పట్టిచ్చినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు.

## మళ్లీ రాజ్యసభకు ఆర్ కృష్ణయ్య.. బీజేపీ తరపున నామినేషన్ దాఖలు



**హైదరాబాద్ :** బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయను న్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శు భాకాంక్షలు తెలుపుతున్నారు.వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా రాహుల్ నర్వేకర్ ఏకగ్రీవ ఎన్నిక



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ నర్వేకర్ ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి ఆయన ఆ పదవికి ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఆయన ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీలు అజిత్ పవార్, ఏకనాథ్ షిండే, ఇతర బీజేపీ నేతలు ఆయనకు సపోర్టు ఇచ్చారు. స్పీకర్ పోస్టు కోసం మహా వికాశ్ అగాధీ కూటమి నామినేషన్ దరఖాస్తు చేయ లేదు.ప్రతిపక్ష నేత ఎన్నిక అంశంలో స్పీకర్ నర్వేకర్ పాత్రపై అందరి దృష్టి ఉన్నది. అసెంబ్లీలో ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీకి 10 శాతం కన్నా తక్కువ సీట్లు ఉన్నాయి.
దీంతో ప్రతిపక్ష నేత హెూ దాను ఇస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జూలై 2022లో తొలి సారి నర్వేకర్ స్పీకర్‌గా నియమితుడయ్యారు. శివసేన ఎమ్మెల్యేలు అనర్హత పిటీషన్లు దాఖలు చేసిన సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారు.తాజాగా ముగిసిన మహా అసెంబ్లీ ఎని ్నక ల్లో మహాయుతి కూటమికి 288 సీట్లలో 230 సీట్లు దక్కాయి. మహా వికాశ్ అగాధికి 46 సీట్లు వచ్చాయి.

## ఆశా వర్కర్ల మీద చేయి చేసుకున్న పోలీసులు..



**హైదరాబాద్ :** హైదరాబాద్ కోఠి డీఎంఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వం ర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడి ల్లిపోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

## ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, యాప్ సేవల్లో అంతరాయం.. టికెట్స్ బుకింగ్‌లో సమస్యలు ఎదుర్కొంటున్న యూజర్లు




**హైదరాబాద్ :** రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సాంకేతిక లోపం కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది ఫలితంగా సోమవారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి.
ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేకపోతున్నామంటూ సోమవారం ఉదయం నుంచి పలువురు యూజర్లు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. టికెట్ బుక్ చేస్తుంటూ ఎర్రర్ అని మెసేజ్ వస్తోందంటూ.. స్క్రీన్ షాట్లు షేర్ చేస్తున్నారు.టికెట్లు బుక్ చేసినప్పుడు మెయింటెనెన్స్ కారణంగా ఈ-టికెట్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయని ఎస్ఎంఎస్ వస్తోందని మరికొందరు పేర్కొంటున్నారు. డౌన్‌డెటెక్టర్ కూడా వెబ్‌సైట్ అంతరాయాన్ని ధృవీకరించింది. అయితే, ఈ సమస్యపై రైల్వే కానీ, ఐఆర్‌సీటీసీ కానీ ఇప్పటి వరకూ స్పందించలేదు. దీనిపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. ప్రస్తుతం కీవర్డ్స్ ట్విట్టర్ ట్రెండింగ్‌లో ఉన్నాయి.

## మాస్కోలో సిరియా అధ్యక్షుడు.. అసద్‌కు రష్యా ఆశ్రయం



**న్యూఢిల్లీ:** సిరియా అధ్యక్షుడు బాషర్ అసద్ రష్యా ఆశ్రయం కల్పించింది. అతను మాస్కో చేరుకున్నట్లు క్రెమ్లిన్ వర్గాలు పేర్కొన్నాయి. హయత్ తాహ్రిర్ అల్ షామ్ జిహాదీలతో పాటు ఇతర ప్రభుత్వ వ్యతిరేక తీవ్రవాదులు శనివారం దేశ రాజధాని డమస్కస్‌లోకి ప్రవేశించాయి. ఆ ఉగ్రదళాలు దేశ రాజధానిని నియంత్రణలోకి తెచ్చుకున్నాయి. సిరియా అధ్యక్ష పదవి నుంచి బాషర్ అసద్ తప్పుకున్నట్లు రష్యా విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. ఇస్లామిక్ దళాలతో జరిపిన చర్చల తర్వాత సిరియా అధ్యక్షుడు దేశం విడిచి వెళ్లినట్లు కూడా రష్యా కన్ఫర్మ్ చేసింది.అసద్‌తో పాటు ఆయన కుటుంబం కూడా మాస్కో చేరుకున్నట్లు రష్యా వర్గాలు వెల్లడించాయి. ప్రజలు ఎన్నుకున్న నాయకుడికి సహకరిస్తామని సిరియా ప్రధాని మోహమ్మద్ అల్ జలాలీ తెలిపారు. ఆల్‌ఖయిదా మాజీ కమాండర్ జాబత్ అల్ నుస్రా నాయకత్వంలోని హెచ్‌టీఎస్ గ్రూపు.. గత వారం సిరియాలోని ఇడ్లిబ్ ప్రావిన్సు నుంచి తీవ్ర దాడులకు దిగింది.అలెప్పో, హమా, హెూమ్స్, అల్ కుసైర్ నగరాల నుంచి సిరియా దళాలను ఆ జిహాదీలు పారద్రోలాయి. అమెరికా మద్దతు ఇస్తున్న ఫ్రీ సిరియన్ ఆర్మీ.. పురాతన పల్మైరా నగరాన్ని స్వాధీనం చేసుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఏకాభిప్రాయం ద్వారా 'ఇండియా బ్లాక్' లీడర్‌ను ఎన్నుకుంటాం: తేజస్వీ యాదవ్



**పాట్నా:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ లీడర్‌ను ఏకాభిప్రాయం ద్వారా ఎన్నుకుం టామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీతో సహా కూటమికి చెందిన ఏ సీనియర్ నాయకుడైనా నాయకత్వం వహించడం పట్ల తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో 'ఇండియా' బ్లాక్ కూటమికి కాంగ్రెస్ నాయకత్వంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. కూటమిని లీడ్ చేసేందుకు కొత్త సారథి కావాలని ఆశిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తేజస్వీ యాదవ్ మీడియాతో మాట్లాడారు. 'కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహించడంలో మాకు ఎలాంటి సమస్య లేదు. కానీ బీజేపీ వ్యతిరేక కూటమిలో చాలా మంది సీనియర్ రాజకీయ నాయకులున్నారన్నది గుర్తించుకోవాలి. కూటమి నేతను ఎన్నుకోవడంపై కలిసి కూర్చుని సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే అన్ని పార్టీల ఏకాభిప్రాయం ద్వారానే ఇది జరుగుతుంది' అని అన్నారు. మరోవైపు 'ఇండియా' కూటమికి నేతృత్వం వహించడంపై టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఆసక్తి చూపారు. బెంగాల్ సీఎం పదవిని నిర్వహిస్తూనే 'ఇండియా' బ్లాక్ బాధ్యతలను కూడా చేపట్టగలనని అన్నారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ కూడా దీనికి మద్దతిచ్చారు. మమతా బెనర్జీ సమర్థురాలని, 'ఇండియా' బ్లాక్‌కు నేతృత్వం వహించే హక్కు ఆమెకు ఉందని అన్నారు.

## కారులో చెలరేగిన మంటలు.. నడిరోడ్డుపై బుగ్గిబుగ్గి..



**హైదరాబాద్ :** ఈ మధ్య కాలంలో రోడ్లపై పరుగులు పెడుతుండగానే వాహనాల్లో మంటలు చెలరేగుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. బస్సులు, కార్లు, బైకులు అన్న తేడా లేకుండా అన్ని రకాల వాహనాలు ఇలాంటి అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నాయి. కొన్ని ఘటనల్లో భారీగా ప్రాణ నష్టం కూడా జరిగింది. మెజారిటీ ఘటనల్లో మాత్రం ప్రాణ నష్టం తప్పింది. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది. రోడ్డుపై రయ్యిమని దూసుకెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కారును ఆపేసి బయటికి పరుగులు తీశాడు. ఆ తర్వాత మంటలు మరింత చెలరేగడంతో కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 200 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..



**హైదరాబాద్ :** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024-25లో వృద్ధి అంచనాలను 7.2శాతం నుంచి 6.6శాతానికి తగ్గించింది. అలాగే, ద్రవ్యోల్బణం అంచనాలను 4.5శాతం నుంచి 4.8శాతం శాతానికి పెంచింది. ఈ క్రమంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,602.58 వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మళ్లీ లాభాలబాటలో పట్టినా చివరకు పతనమయ్యాయి. ఒక దశలో 81,783.28 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,411.55 పాయింట్లకు తగ్గింది. చివరకు 200.66 పాయింట్ల నష్టంతో 81,508.46 వద్ద ముగిసింది. నిఫ్టీ 58.80 పాయింట్లు తగ్గి.. 24,619.00 వద్ద ముగిసింది. దాదాపు 2,222 షేర్లు పురోగమించగా.. 1,692 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీ నష్టపోయిన వాటిలో టాటా కన్స్యూమర్, హెచ్‌యూఎల్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, నెస్లే ఇండియా ఉన్నాయి. ఎల్అండ్‌టీ, విప్రో, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, బీపీసీఎల్, టాటా స్టీల్ లాభపడ్డాయి. సెక్టార్లలో ఎఫ్‌ఎంసీజీ, మీడియారంగాల షేర్లు 2శాతం చొప్పున, ఫార్మా, పీఎస్‌యు బ్యాంక్, ఆటో, ఎనర్జీ 0.5 శాతం చొప్పున పతనమయ్యాయి. మెటల్ ఇండెక్స్ 0.6 శాతం, క్యాపిటల్ గూడ్స్ ఇండెక్స్ ఒకశాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

## గుర్రపు బండిని వేగంగా ఢీకొట్టిన కారు.. తర్వాత ఏం జరిగిందంటే?



**లక్నో:** వేగంగా వెళ్తున్న కారు ఒక గుర్రపు బండిని ఢీకొట్టింది. దీంతో ఆ గుర్రం ఏడు అడుగుల మేర గాలిలోకి ఎగిరింది. సుమారు 20 అడుగుల దూరంలో పడిన గుర్రం అక్కడికక్కడే చనిపోయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో కొందరు వ్యక్తులు ఒక గుర్రం బండిపై ప్రయాణించారు. బాగ్‌పట్‌లోని గౌరీపూర్ ప్రాంతంలో రోడ్డు మలుపు నుంచి ఢిల్లీ-సహారన్‌పూర్ హైవేలోకి ఆ గుర్రం బండి ప్రవేశించింది. కాగా, జాతీయ రహదారిపై ఒక కారు వేగంగా దూసుకెళ్లింది. ఆ రహదారిపైకి ప్రవేశించిన ఆ గుర్రం బండిని బలంగా ఢీకొట్టింది. ఈ ధాటికి ఆ గుర్రం ఏడు అడుగుల మేర గాలిలోకి ఎగిరింది. సుమారు 20 అడుగుల దూరంలో అది పడింది. తీవ్రంగా గాయపడిన ఆ గుర్రం అక్కడికక్కడే చనిపోయింది. గుర్రం బండిలో ప్రయాణించిన వారితో సహా ఐదుగురు వ్యక్తులు ఈ సంఘటనలో గాయపడ్డారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన ఐదుగురు వ్యక్తులను ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుర్రం మృతికి కారణమైన కారును గుర్తించారు.

# రాజకీయ పార్టీల చేతిలో సోషల్ మీడియా అస్త్రం, ప్రత్యర్థులను పరిగెట్టిస్తున్న పోస్టులు




**హైదరాబాద్ :** ఒకప్పుడు రాజకీయాలంటే మైకుల ముందు గంటల కొద్దీ వాదనలు, టీవీ డిబెట్లు. ఇప్పుడు పాలిటిక్స్ మోడ్ మార్చాయి. డిజిటల్ యుగంలో పాలిటిక్స్ సోషల్ మీడియా మార్గాన్ని ఎంచుకున్నాయి. సాంకేతికత అభివృద్ధితో సార్మ్ ఫోన్ నేటి ప్రపంచాన్ని రూల్ చేస్తుంది. ఏది కావాలన్న క్షణాల్లో మన ముందుకు తెస్తుంది. సార్మ్ ఫోన్ల వాడకం పెరగడం, సోషల్ మీడియా విస్తరణతో పాలిటిక్స్ రూటు మార్చాయి. సోషల్ మీడియా రాజకీయాలకు తెరలేపాయి. ఇందుకు ప్రత్యేకంగా సోషల్ మీడియా కార్యకర్తలను సిద్ధం చేసుకుంటున్నాయి. తమ మద్దతుదారులతో సోషల్ మీడియా బృందాలు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా క్షణాల్లో ప్రజలకు తెలిసేలా చేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, జనసేన...ఇప్పటికే సోషల్ మీడియాలో బలంగా ఉన్నాయి. విషయం ఏదైనా క్షణాల్లో వైరల్ చేయగల ప్రత్యేకగా ఈ పార్టీలకు, వీరి మద్దతుదారులకు ఉంది. గ్రామాల నుంచి దేశ రాజధాని వరకు పార్టీ పరంగా జరిగే కార్యక్రమాల నుంచి అధికార పార్టీలను ఇరకాటంలో నెట్టే సమాచారం వరకు క్షణాల్లో వైరల్ చేస్తుంటాయి. తాము ఎంచుకున్న అంశాన్ని దేశవ్యాప్తంగా ట్రేడింగ్ లోకి తీసుకువస్తుంటాయి. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణే ఇటీవల జరిగిన తెలుగు రాష్ట్రాల ఎన్నికలు, ఆ తర్వాత పరిస్థితులు. ఇటీవల ఎన్నికలుతెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించిందనే చెప్పాలి. విషయం ఏదైనా తమకు అనుకూలంగా మార్చుకుని క్షణాల్లో పోస్టులను వైరల్ చేస్తూ... ప్రజలను మభ్యపెట్టడంలో సోషల్ మీడియాకు ప్రత్యేకత ఉంది. తెలంగాణ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సోషల్ మీడియా పాలిటిక్స్ జోరుగా సాగించాయి. అయితే ఈ విషయంలో కాస్త వెనుక బడిన బీఆర్ఎస్... ఎన్నికల్లో పరాజయాన్ని చూసింది. కాంగ్రెస్ హామీలు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై వ్యతిరేకతను సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికి చేర్చి హస్తం పార్టీ విజయం సాధించింది. ఇప్పుడు బీఆర్ఎస్ ఇదే ఫార్మూలను వాడుతోంది. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుంచి అదే సోషల్ మీడియాతో.... కాంగ్రెస్ ను ముప్పుతిప్పలు పెడుతోంది బీఆర్ఎస్. చిన్నపాటి నిరసన నుంచి అరెస్టులు, ఆందోళన, అధికార కాంగ్రెస్ చర్యలు, ప్రభుత్వ నిర్ణయాలు ఇలా ప్రతి అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ సోషల్ మీడియా పాలిటిక్స్ చేస్తుంది. సోషల్ మీడియా వింగ్స్ఇక ఏపీలో టీడీపీ, వైసీపీ, జనసేనకు స్ట్రాంగ్ సోషల్ మీడియా వింగ్స్ ఉండడంతో...వీటి మధ్య ఏ విషయమైన హెూరాహెూరీగా ఉంటుంది. ఏ విషయానైనా రాజకీయంగా ముడిపెడుతూ...లబ్దిపొందేందుకు రాజకీయ పార్టీలు సోషల్ మీడియా పాలిట్రిక్స్ చేస్తున్నాయని నిపుణులు అంటున్నారు. సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు, పోస్టులు పూర్తిగా నమ్మే ప్రసక్తి లేదంటున్నారు. రాజకీయ పార్టీల మద్దతుదారులు తమకు అవసరమైన కొద్ది సమాచారాన్ని మాత్రమే ట్రిమ్ చేసి వీడియోలు పోస్టు చేస్తుంటాయని అంటున్నారు. అయితే ఇటీవల కాలంలో సోషల్ మీడియా విస్తరించడంతో...ప్రజలను మభ్యపెట్టే అవకాశం లేకపోలేదంటున్నారు. అందుకే రాజకీయ పార్టీలు ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా రాజకీయాలు సార్ట్ చేశాయని, ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టేందుకు సర్వశక్తులు ఒడ్డుతు న్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# తెలంగాణ ప్రజలకు బిగ్ రిలీఫ్.. ఇకనుంచి మొబైల్‌లోనే పౌరసేవలు.. అందుబాటులోకి యాప్




**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది. పౌరసేవలను మరింత సులభతరం చేయనుంది. సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి తేనుంది. దీని ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. ఈ యాప్‌తో ఇంటి వద్దే పౌర సేవలు అందనున్నాయి. మొబైల్‌లోనే పౌరసేవలుతెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. కొత్త సర్వీసులు..మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హెూటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. రూ.300కే ఇంటర్‌నెట్..గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో..ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. సీఎం మాట్లాడే అవకాశం..ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధా నమవుతాయని అధికారులు వివరిస్తున్నారు

# తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు

## : పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ :** సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండేనని.. మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. డిసెంబర్ 9న తెలంగాణా ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ చిహ్నం చర్చ జరుగుతుందని.. తెలంగాణకు అధికారిక గేయం లేదు.. తెలంగాణ సెంటిమెంట్‌కి అనుగుణంగా తమ ప్రభుత్వం రాగానే రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని పొన్నం ప్రభాకర్ వివరించారు. 'తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారికంగా లేదు. అది ఒక పార్టీకి సంబంధించిన అప్లికెటెడ్ తప్పు.. రాష్ట్ర అధికారిక విగ్రహం కాదు. ఈరోజు అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఆవిష్కరించుకుంటున్నం. తెలంగాణకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నాం. ఒక వ్యక్తికి, ఒక కుటుంబానికి పరిమితం కాదు తెలంగాణ తల్లి' అని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. '10 సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లలో, పోలీస్ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందాం. తెలంగాణ ఏర్పడడానికి సోనియా గాంధీ కారణం. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు' అని మంత్రి వివరించారు. 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన వారికి ఈ సభ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నం. రాజకీయంగా తెలంగాణ అంశాన్ని 10 సంవత్సరాలు చూశాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదు. గత 10 సంవత్సరాలుగా ఉద్యోగులను ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగ నాయకులు పదవి విరమణ కాగానే వారికి పదవులు ఇస్తే.. వారు అనుకూలంగా ఉంటారేమో.. కానీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడానికి ఒక కమిటీ వేశారు. అందులో ఒక నిర్ణయం తీసుకున్నాం' అని పొన్నం వ్యాఖ్యానించారు. 'లోకాలిటీ సమస్య ఉంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తం. ఖమ్మం జిల్లాలో వరదలతో చాలా ప్రాంతాలు మునిగి రూ.10 వేల కోట్ల నష్టం జరిగితే.. ముష్టి రూ.400 కోట్లు ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నిధులు తెచ్చుకునేలా ఉండాలి. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి సేవ చేసుకోవాలి. తెలంగాణ తల్లి రూపంలో రాచరికపు పాలన లేకుండా చూశాం. ఒకవైపు అభయ హస్తం.. మరోవైపు పచ్చని పాడి పంటల పచ్చదనం.. ఇది అభివృద్ధికి నిదర్శనం. కిరీటాలు లేకుండా..గ్రామాల్లో కనిపించే గ్రామ వనితలాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది' అని పొన్నం వివరించారు. 'తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉండేలా విగ్రహ ఏర్పాటు ఉంటుంది. అందరి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో హామీలు అమలు చేశాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్.. ఇలా ఎన్నో పథకాలు అమలు చేశాం. ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి' అని మంత్రి వెల్లడించారు.

# హైదరాబాద్ భారతదేశానికి సైన్స్ రాజధానిగా ఎలా అభివృద్ధి చెందుతోంది?

**హైదరాబాద్ :** హైదరాబాద్ భారతదేశంలోని ప్రముఖ సైన్స్ అండ్ టెక్నాలజీ కేంద్రాల్లో ఒకటి. ఇక్కడ వివిధ రంగాల్లో విస్తృతమైన శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఐటీ, సాఫ్ట్‌వేర్, జీవశాస్త్రం, వైద్య శాస్త్రం, నానోటెక్నాలజీ, శక్తి, పర్యావరణం రంగాల్లో అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. చారిత్రక నేపథ్యం..చార్మినార్ నిర్మాణం ద్వారా హైదరాబాద్ శాస్త్రీయ ఆసక్తిని 1591 నుండే ప్రదర్శించింది. డిజైన్, ఇంజనీరింగ్, మెటీరియల్ సైన్స్ వంటి విభాగాల్లో చార్మినార్ ఒక అద్భుతమైన ఉదాహరణ.

నిజామియా అబ్జర్వేటరీ..ప్రపంచంలోనే అరుదైన ఖగోళ పరిశోధన సంస్థ ఇక్కడ ఉండటం.. హైదరాబాద్ శాస్త్రీయ వారసత్వానికి నిదర్శనం. హైదరాబాద్ భారతదేశంలో విలీనం అవ్వడానికి ముందే ఇక్కడ రీసెర్చ్ సెంటర్లు ఉన్నాయి. సెంట్రల్ ల్యాబరేటరీస్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ వంటి సంస్థలు.. హైదరాబాద్‌లో పరిశోధన రంగాన్ని ప్రోత్సహించాయి. ఆధునిక కాలంలో..రీజినల్ రీసెర్చ్ ల్యాబరేటరీని స్థాపించడం.. ఫార్మా రంగంలో హైదరాబాద్‌కు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ హైదరాబాద్‌లో ఉండటం కూడా దీనికి కారణం. ఇక ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ఏర్పాటు సాఫ్ట్‌వేర్, ఐటీ విప్లవానికి నాంది పలికింది. అనేక ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలను హైదరాబాద్‌లో స్థాపించారు. ఇవి మానవ వనరుల అభివృద్ధికి దోహదపడ్డాయి. ఇదే సమయంలో.. ప్రభుత్వాల నుంచి మంచి ప్రోత్సాహం లభించింది. ముఖ్యంగా తెలంగాణ ఏర్పడ్డాక.. ప్రభుత్వం సైన్స్, సాంకేతిక రంగాల అభివృద్ధికి



అనేక చర్యలు చేపట్టింది. దేశంలోని వివిధ ప్రాంతాల రవాణా సౌకర్యాలు ఉండటం వల్ల హైదరాబాద్‌లో అనేక కంపెనీలను స్థాపించారు. అనేక విద్యాసంస్థలు ఉండటం వల్ల మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లో సైన్స్, సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం ఇతర నగరాల కంటే ఎక్కువ ఉంటోంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఉండటం వల్ల అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ తమ కార్యకలాపాలను నిర్వహించడానికి ఇష్టపడుతున్నాయి. ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ.. హైదరాబాద్ ఇండియాస్ ఫార్మా సిటీగా పేరుగాంచింది. ఇక్కడ ఔషధాల అభివృద్ధి, జన్యు ఇంజనీరింగ్, బయో ఇన్ఫర్మాటిక్స్ వంటి రంగాలలో ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, సెంటర్ ఫర్ సెల్ అండ్ మాలిక్యులర్ బయాలజీ వంటి సంస్థలు పోషిస్తున్నాయి.

# దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఆధ్వర్యంలో వేడుకలు**
**దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఆద్వర్యం లో పలువురికి సన్మానం**
**దళితులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టం అమలు చేయాలి**
**అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షలు దళిత జర్నలిస్టులకు అందజేయాలి**





**భద్రాద్రి కొత్తగూడెం 09 :** కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో దళిత జర్నలిస్టుల ఫోరమ్ అవిర్భావ దినోత్సవం సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆదేశాల మేరకు దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఫోరమ్ 10 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కొత్తగూడెం ఎస్సీ ఎస్టీ పిసి మైనార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా కేకులు కట్ చేసి అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న దళిత నాయకులను నాయకురాళ్లను పలువురిని దళిత జర్నలిస్టు పోరం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టు ఫోరం ద్వారా దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు గత పది సంవత్సరములుగా అలుపెరుగని పోరాటం చేస్తూ దళిత జర్నలిస్టులను చైతన్యం పరుస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దళితులు అంటేనే చులకనగా చేసే ఈ సమాజంలో దళిత జర్నలిస్టు సమస్యలను నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జాన్ సెక్రటరీ డేవిడ్ రాష్ట్రప్రభుత్వం దృష్టికి అనేక సమస్యలు తీసుకెళ్లడం జరిగింది. దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టం అమలు చేయాలని దళిత బంధు లాగా అంబేద్కర్ అభయహస్తం ద్వారా 12 లక్షలు దళిత జర్నలిస్టులకు మొదటి విడతగా అందజేయాలని. డబల్ బెడ్ రూములు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టులకు మొదటి విడుదల అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి యువజన మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, జర్నలిస్ట్ బరిగెల భూపేష్ కుమార్. మేదిని లక్ష్మి రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మహిళా సమైక్య నాయకురాలు కరిష రత్నకుమారి నక్క సృజన కూరపాటి రవీందర్ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బరిగెల సంపూర్ణ దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ శెట్టి గోపి రవీందర్ బుపేష్ నాగయ్య వినోద్ వికాస్ తదితర నాయకులు పాల్గొన్నారు దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా హాబీబ్ అల్లా బేగ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :**కొత్తగూడెం(లక్ష్మీదేవి పల్లి) తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫరూక్ అహ్మద్ ఆదేశానుసారం ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలం రైతువేదిక దగ్గర జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల అధికారిగా షేక్ రాజా సాహెబ్ వ్యవహరించారు, జిల్లా అధ్యక్షుడుగా హాబీబ్ అల్లాబేగ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముంతాజ్ ఆలీ, కోశాధికారిగా షేక్ యాకుబ్ లతో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎండీ గౌస్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎండీ యాకుబ్ పాషా, జాని మియా, మహిళా ఉపాధ్యక్షురాలుగా రఫీయా సుల్తానా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా షేక్ రెహానా, ముస్తఫా, సుధాకర్, ఖాన్, గౌరవ సలహాదారుడుగా ఎండీ యాకుబ్ పాషా,(మైనారిటీ జిల్లా అధ్యక్షుడు )ముఖ్య అతిథిలుగా షేక్ రాజా సాహెబ్ వ్యవహరించారు, జిల్లా అధ్యక్షుడుగా హాబీబ్ అల్లాబేగ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముంతాజ్ ఆలీ, కోశాధికారిగా షేక్ యాకుబ్ లతో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎండీ గౌస్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎండీ యాకుబ్ పాషా, జాని మియా, మహిళా ఉపాధ్యక్షురాలుగా రఫీయా సుల్తానా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా షేక్ రెహానా, ముస్తఫా, సుధాకర్, ఖాన్, గౌరవ సలహాదారుడుగా ఎండీ యాకుబ్ పాషా,(మైనారిటీ జిల్లా అధ్యక్షుడు )ముఖ్య అతిథిలుగా షేక్ సైదులు, సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు

# మా తెలంగాణ తల్లి సోనియమ్మ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సోనియా అమ్మ జన్మదిన వేడుకలు

**సోనియమ్మ ఆశీస్సులతోనే ప్రజా పాలన**
**నాయకులు కంచర్ల చంద్రశేఖర్ దేవిప్రసన్న, ఆళ్ళ మురళి, నాగా సీతారాములు, శంకర్ నాయక్**






**భద్రాద్రి కొత్తగూడెం 09 :** కొత్తగూడెం కోట్లాదిమంది తెలంగాణ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నాయకురాలు సోనియమ్మ అని ఆమె తెలంగాణకు తల్లి లాంటిదని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ఐఎన్టీయూసి నాయకులు శంకర్ నాయక్ అన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు జరిపారు. కేకు కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏళ్ల తరబడి సుదీర్ఘంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు జరిగితే చివరకు సోనియా గాంధీ ధైర్యంతో పార్లమెంటు తలుపులను మూసి తెలంగాణ ఇచ్చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించి ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని తెలంగాణను పాలించడానికి దశా దిశా మార్గ నిర్దేశం చేసిన మహనీయురాలు సోనియా గాంధీ అని కొనియాడారు.తెలంగాణకు కష్టం వచ్చినా, నష్టం వచ్చినా కాంగ్రెస్ అండగా ఉంటుందని సోనియా ఓ తల్లిలా భరోసా ఇచ్చారని గుర్తు చేశారు.తెలంగాణ బిడ్డలకు సోనియానే తల్లి అన్నారు. తెలంగాణ ప్రజల కోసం సోనియా ఆరు గ్యారంటీలను ఇచ్చి మరింత భరోసా కల్పించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల సమిష్టి కృషి వల్లే నేడు ప్రభుత్వం పదవుల్లో ఏర్పడిందని, ఇన్నేళు కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఎన్నొ కేసులు ఎదుర్కొన్నారని.. కార్యకర్తలకు మాట ఇస్తున్నామని వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు లతో మాట్లాడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, పెద్దబాబు, ఐఎన్టీయూసి నాయకులు శంకర్ నాయక్, సెంట్రల్ రైల్వే బోర్డ్ సభ్యులు, కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, పరమేష్ యాదవ్, దిశ కమిటీ సభ్యులు ఆనంద్ రావు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, బాలిశెట్టి సుందర్ రాజ్, సుందర్ లాల్ కోరి, కెకె శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, బాల ప్రసాద్, సత్యనా రాయణ రెడ్డి, రాజుగౌడ్, జయప్రకాష్, పూనెం శ్రీనివాస్, అంత డపుల కృష్ణ, బండ వెంకటేశ్వర్లు, యాసారపు నర్సింహారావు, జిడీ మహేష్, లాలు, చిన్న, చింత రమేష్, కొం పల్లి వీరయ్య, కడియాల సత్యనారాయణ, బొబ్బిల రాజు, చింత మాధవ్, బొబ్బల వెంకట్ యాదవ్, పెనగడప నాగారాజు, కునోస్త్ కిషన్, బోదాసు కనకరాజు, అజ్మీరా మంగ్య, ధారావత్ లక్ష్మ ణ్, మహిళా నాయకురాళ్లు వాణిరెడ్డి, హైమావతి, రమాదేవి, రు క్మిణి, శాంతి, స్వాతి రెడ్డి, స్వప్నరెడ్డి, హేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నాడు హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో

**భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అలాగే ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు కి కరపత్రం ఇచ్చిన గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్ప ప్రకాష్ దొర**



**భద్రాద్రి కొత్తగూడెం 09 :** కొత్తగూడెం ఈరోజు నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటుకు ముఖ్యంగా భద్రాచలం ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఏజెన్సీకి నడిబొడ్డున ఉన్న భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే అన్ని వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటారని ఆశా భావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు

**శివరాత్రి అయిలమల్లు పిలుపు మేరకు**
**వడ్డెర ఎస్టి సాధనకై ఎమ్మెల్యేకు వినతి పత్రాం అందించే కార్యక్రమంలో**
**జిల్లా అధ్యక్షులు ముద్దంగుల శేఖర్ ఆధ్వర్యంలో**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 09 :నియోజవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ని మర్యాదపూ ర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు తదనంతరం రాష్ట్ర జిల్లా.మాట్లాడుతూ అణగారిన తెలంగాణ వడ్డెర నవ్య తెగ గత 44 సంవత్సరాలుగా ఎస్టి డిమాండ్ కోసం పోరాడుతున్నాము. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీ లో చేర్పిస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గౌరవ శ్రీ రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు ఇస్తానని మేనిఫెస్టోలో పొందుపరిచారు. గతంలో జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని ఎస్టీలుగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్ర మంలో. నియోజకవర్గ అధ్యక్షులు భక్తుల నాగరాజు కార్యవర్గ సభ్యులు గోగుల ప్రేమ్ కుమార్ పాల్వంచ మండల అధ్యక్షులు ఆలకుంట శోభన్ సంపంగి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అపచారానికి..తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలి..



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా.. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడిక్కడ తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. మేడ్చల్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. 'ప్రభుత్వం చేసిన అపచారానికి తప్పకుండా రీతిలో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది. అందుకే ఈ వేదిక ద్వారా బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరికీ.. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుడికి, ప్రతి ఒక్క ఉద్యమ బిడ్డకి నేను విజ్ఞప్తి చేస్తున్నా. మనం రెండు పనులు చేద్దాం. ఖచ్చితంగా తెలంగాణ తల్లిని 2007లో ఏ తల్లి అయితే ఉద్యమంలో నుంచి ఉద్భవించిందో.. సోషల్ మీడియా, వాట్సాప్ డీపీల్లో తెలంగాణ తల్లి డీపీగా పెట్టుకుందాం.. ఎవడు ఏం పీకుతడో చూద్దాం అనే మాట నేను విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎక్కడికక్కడ.. ఎక్కడైతే తెలంగాణ తల్లి విగ్రహాలు ఉన్నాయో.. అక్కడ రేపటి రోజున.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా రేపు రాష్ట్రవ్యాప్తంగా పాలాభిషేకాలు చేద్దాం. అవసరమైతే పంచామృతాభిషేకాలు చేద్దాం.. జరిగిన తప్పుకు క్షమాపణలు అడుగుదాం.. ఈ కాంగ్రెస్ మూరు?లకు చరిత్ర తెలియదు.. ఈ సన్నాసులను క్షమించమని కోరుదాం' అన్నారు.రేవంత్‌రెడ్డి దొంగ మాటలు..'ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నయ్. మచ్చుకు ఒకటి. సంవత్సరం పాలన.. విజయోత్సవాలు అని చెప్పి పైసలు బర్బాది చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం. రుణమాఫీ అయిపోయింది చేశానని అంటున్నడు. మా ఇద్దరు నేతలు వచ్చి ఓ కాగితం ఇచ్చి వెళ్లారు. ఘట్కేసర్ ఫార్మర్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ. మచ్చుకు ఎంత దొంగమాటలు.. రేవంత్‌రెడ్డి మాట్లాడే మాటలు.. కాంగ్రెస్ మాటలు అని చెప్పడానికి ఒకటి శాంపిల్‌గా ఒకటి చెబుతున్న. ఘట్కేర్ రైతుల కో ఆపరేటివ్ సొసైటీ.. ఇందులో 1189 మంది రైతులు ఉన్న రు. అందరికీ రూ.2లక్షల కంటే తక్కువనే లోన్లు ఉన్నయ్. మొత్తం చిట్టా ఉన్నది. వాళ్లకు కావాల్సిన రుణమాఫీ తిప్పితిప్పి కొడితే.. రూ.18.98లక్షలు. రేవంత్‌రెడ్డి మొత్తం అయ్యింది అంటున్నడు. ఇందులో ఎంత మందికి రుణమాఫీ జరిగిందో తెలుసా?.. 1189 మంది రైతుల్లో ఒకరికీ రుణమాఫీ కాలేదు. గిట్లుంటది రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌తో పెట్టుకుంటే. ఆరు గ్యారంటీలు అటకెక్కినయ్' అన్నారు.రేవంత్‌రెడ్డి ఏం చేశాడంటే.. అన్నాదమ్ముళ్లకు అమృతం పంచిండు..'ఈ సంవత్సర కాలంలో ఏంజరిగిందని ఆలోచిస్తే.. మూడు మాటలు చెప్పచ్చు. కేసీఆర్‌కు తిట్లు.. దేవుడిపై ఒట్లు.. హామీలకు మాత్రం తూట్లు. 420 హామీలకు తూట్లు. ఇది తప్పా పీకింది ఏమీ లేదు. రేవంత్‌రెడ్డి ఏం చేసిండయ్యా అంటే.. అదానీ కోసం, అల్లుడి కోసం.. అన్నదమ్ముళ్ల కోసం, బావమరిదికి అమృతం పంచేందుకు జోర్దార్ పని చేసిండు. వచ్చే సంవత్సరం అనుముల అన్నాదమ్ముళ్లు అదానీ దాటిపోయే స్థాయికి తెలంగాణ మాత్రం దోపిడీ చేస్తున్నరు. అందుకే మిమ్మల్ని కోరేదీ. సందర్భం ఏదైనా ఈ మోసగాళ్లను నమ్మడానికి వీల్లేదు. రాబోయే రోజుల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు కావచ్చు.

# లోన్ ఇస్తానని చెప్పి రూ.39 వేల నాటు కోళ్లు తిన్న బ్యాంక్ మేనేజర్..!



**హైదరాబాద్:**ఆ బ్యాంక్ మేనేజర్‌కు నాటు కోడి కూర అంటే చాలా ఇష్టం..! నాటు కోడి కూర కోసం అతడు చెవులు కోసుకోమన్నా కోసుకుంటాడు..! పుష్టిగా నాటు కోడి కూర తినడం కోసం అతను వెంపర్లాడు తుంటా డు..! ఈ క్రమంలో నిత్యం నాటు చికెన్ తినడం కోసం ఆ మేనేజర్ ఒక ప్లాన్ వేశాడు..! ఒక రైతు అవసరాన్ని అసరాగా చేసుకుని తన కోరిక నెరవేర్చుకున్నాడు..! ఏకంగా రూ.39 వేల విలువ చేసే నాటు కోళ్లు తిన్నాడు..! ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్ జిల్లాలోని మస్తూరి పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. మస్తూరి పట్టణానికి చెందిన రైతు మన్హర్‌కు కోళ్ల ఫారమ్ ఉన్నది. తన పొలంలో ఏర్పాటు చేసిన ఆ కోళ్ల ఫారాన్ని మరింత విస్తరించాలని రైతు భావించాడు. అందుకు లోన్ తీసుకోవాలని నిర్ణయించుకుని స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌ను కలిశాడు. లోన్ ఇస్తానని చెప్పిన మేనేజర్ తనకు నాటు కోడి కూర అంటే ఇష్టమని, తనకు నాటు కోడి తెచ్చివ్వాలని కోరాడు.లోన్ వస్తదన్న ఆశతో రైతు మన్హర్ బ్యాంకు మేనేజర్ చెప్పినట్టే చేశాడు. అప్పటి నుంచి మొదలు లోన్ పేరు చెప్పి తరచూ అతడు మన్హర్ ద్వారా నాటు కోళ్లు తెప్పించుకుని తిన్నాడు. ఇలా రెండు నెలల వ్యవధిలో అతడు మొత్తం నాటుకోళ్లు తిన్నాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వెంకటాపూర్ లో ఘనంగా తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**కోరుట్ల టౌన్, డిసెంబర్ 09 :**కాంగ్రెస్ అగ్రనేత,తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వెంకటాపూర్ కాంగ్రెస్ కుటుంబం.సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని సన్మానించిన ముహమ్మద్ నసీర్,జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో త్యాగధనుల గాంధీ నెహ్రూ కుటుంబంలో ఒకరైన కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు,తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారి పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ మాట్లాడుతూ 125 ఏళ్ళ చరిత్రగల కాంగ్రెస్ పార్టీకి నాలుగు సార్లు అధినేత్రిగా ఎన్నికై, అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన నాయకురాలుగా నిలిచారని, యూపీఏ, జాతీయ సలహా సంఘాల అధ్యక్షురాలిగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సమాచార హక్కు చట్టాల అమలులో ముఖ్యపాత్ర పోషించారని, ఆరు సార్లు ఎంపీ గా, 15 ఏళ్ళు అధ్యక్షురాలుగా ఉన్నత సేవలు అందించారని, సమసమాజ స్థాపన, సామాజిక సమైక్యత కోసం కృషి చేశారని, తెలంగాణ ఏర్పాటు అనేది సోనియా గాంధీ వల్లే జరిగిందని అన్నారు.. యూత్ కాంగ్రెస్ కు సంబంధించి నూతనంగా ఎన్నికైన కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, ఉపాధ్యక్షులు ముక్కెర రాజేశ్, ఎండి రిజ్వాన్ పాషా, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు కరిపెల్లి అజయ్ రెడ్డి,కాశిరెడ్డి వెంకటరెడ్డిలకు శాలువలతో సత్కరించారు..యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని నూతన కమిటీని కోరడం జరిగింది.పార్టీ కష్ట కాలంలో ఎన్నో అవమానాలు, అక్రమ అరెస్ట్ లు,కష్ట నష్టాలను ఎదుర్కొని నిలబడి,జువ్వాడి సోదరుల నాయకత్వం బలపరచి, పార్టీకి సేవలను అందించిన నాయకులలో ఒకరైన కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపి,శాలువతో సత్కరించారు.. ఈ సందర్భంగా ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ యుపిఎ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించిన సోనియాగాంధీ నాయకత్వంలో దేశం అభివృద్ధి లో ముందుకు వెళ్లిందని, సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పాటు అయిందని అన్నారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపి, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించి, పార్టీ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు నేను చేసిన సేవలను గుర్తించి, సన్మానం చేసిన మహమ్మద్ నసీర్ తో పాటు వెంకటాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు బర్కము చిట్టి బాబు, కోరుట్ల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నబి,మాజీ ఉప సర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బర్కము నర్సయ్య,బూత్ ఎన్రోలర్ బర్కము రాజేందర్, కాంగ్రెస్ నాయకులు ధ్యాగ గంగాధర్,రాసత్ పాషా, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్లు పిట్టల రమేష్, నూతీపెల్లి మధు, కాంగ్రెస్ నాయకులు ధ్యావనపల్లి గోపి, కట్ట వెంకటేశం, జైన్,రాజ్ కుమార్, పిట్టల శ్రీధర్, కుమ్మరి గంగా రెడ్డి,నజీర్,అలీఫ్, కిరణ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు సాధిక్, ధ్యాగ శ్రీనివాస్, పిట్టల రాకేష్, ఓరుగంటి రాజు, మహమ్మద్ నసీర్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## నూతన బూత్ కమిటీ ల నియామకం



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 09 :** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎకీన్పూర్, అర్బన్ కాలని, హనుమాన్ నగర్,మరియు భీముని దుబ్బ వార్డులలో నూతన బూత్ కమిటీలు నియామకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు, బింగి వెంకటేష్, పట్టణ ఇన్చార్జి,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, పట్టణ ఉపాధ్యక్షులు,మల్క అంజనేయులు, ఎర్ర రాజేందర్, గుద్దేటి రాజేందర్, బూత్ అధ్యక్షులు, తోట దుర్గా ప్రసాద్, చెట్టిపెల్లి మమత ఓం ప్రకాష్,మనిరాజ్, నెమురి విజయ్ కుమార్, పత్తి సురేష్, ఎర్ర హారిక,జాగిలం శంకర్,మరియు బూత్ కమిటీల సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజా పాలన విజయోత్సవాల లో పబ్లిక్ టాయిలెట్స్ నీ శుభ్రపరిచిన ఆటో డ్రైవర్స్



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 09 :**ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా గౌరవ మునిసిపల్ కమీషనర్ బట్టు తిరుపతి గారి ఆదేశాల మేరకు ఈ రోజు ఆటో యూనియన్ సంఘం లోని 50 మంది సభ్యులు టాయిలెట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు.కోరుట్ల పట్టణంలోని ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గారు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గౌనేల మహేష్, ఆటో యూనియన్ సంఘ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ హక్కుల వేదిక రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9** :ఈనెల 14, 15వ తేదీల్లో అనంతపురంలో జరిగే ఉభయ తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక 10 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అక్కేనపల్లి వీరాస్వామి లు మాట్లాడుతూ "ప్రతి మనిషికీ ఒకే విలువ" అని బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన పిలుపుని మా సంస్థ మూడవ మహాసభలోనే అంతర్లీనం చేసుకుంది. బుద్ధుడి నుండి అంబేద్కర్ వరకు మానవహక్కుల దేశీయ మూలాలు వెతుక్కుంటూ, దేశ విదేశాలలో జరిగే హక్కుల ఉల్లంఘనలను ప్రశ్నించడం, వాటి గురించి పోరాడడం మానవ హక్కుల ఉద్యమ కర్తవ్యం అన్నారు. ఆ కర్తవ్యాన్ని ఈ మహాసభలలో పునరుద్ఘాటిస్తామన్నారు. ఈ మహా సభల్లో వక్తలు ప్రధానంగా కులగణన ఎందుకు అవసరం,బస్తర్ లో మానవ హక్కుల ఉల్లంఘనలు, ఎన్. ఈ. పి 2020కాషాయికరణ, కార్పొరేటీకరణ అంశాలపై ఎస్.ఎన్. సాహు, సామాజిక విశ్లేషకులు మాజీ రాష్ట్రపతి కె.ఆర్. నారాయణ ఓఎస్టి, మాలిని సుబ్రహ్మణ్యం, స్వతంత్ర విలేఖరి, కొప్పర్తి వెంకట రమణమూర్తి, చరిత్ర విశ్రాంత అధ్యాపకులు ప్రసంగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చింతామల్ల గురువయ్య,బిఎంఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు మాంద్ర మల్లయ్య యాదవ్, న్యాయవాదులు దరావత్ వీరేష్, బి.గోపి, కె.చంద్రకాంత్, బి.వేణు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత జయంతి వారోత్సవాలు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9 :**భగవద్గీత జయంతిని పురస్కరించుకొని దేవాలయాలు– ధార్మిక సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 9 నుండి 15 వరకు గీతా జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐక్యవేదిక కన్వీనర్ ఎన్. సి .హెచ్ వేణుగో పాలచార్యులు, కోకన్వీనర్లు నాగవెల్లి ప్రభాకర్ , పర్వతం శ్రీధర్ కుమారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక భగవద్గీతా పారాయణం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి శనివారం వరకు పట్టణంలోని అన్ని దేవాల యాలలో సామూహిక భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అలాగే ముగింపుగా డిసెంబర్ 15న స్థానిక రవి మహల్ లో ప్రతి సంవత్సరం లాగానే వెయ్యి మంది భక్తులచే సామూహిక భగవద్గీత పారాయణం సహస్ర గల గీతార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందులో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి వారు పాల్గొని భక్తులకు తమ ఆధ్యాత్మిక ప్రవచనాన్ని అందజేస్తారని తెలిపారు. పట్టణ, పరిసర గ్రామాల భక్తులు వందలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి, ఆండాళ్ గోష్ఠి భక్తులు,ఐక్య వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రజా పాలనలో ఆగని వేధింపులు



**హుజూరాబాద్, డిసెంబర్ 9:**హుజూరాబాద్ మండలం, రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గ్రామపంచాయతీలో ప్రజలకు నోట్లో నాలికలా మెలిగి, మౌలిక వసతుల్లో భాగంగా సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, వైకుంఠధామాలు, చెత్త సేకరణ షెడ్లు, మురికి కాలువలు, వీది దీపాలు ఏర్పాట్లు చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించి తమ జేబులకు చిల్లులు పెట్టుకున్న సర్పంచులు, తమ బిల్లులను పాత ప్రభుత్వం ఇవ్వకపోగా, ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డి ఎన్నికలకు ముందు సర్పంచ్ ల బాధలు తెలుసు, సర్పంచ్ ల బిల్లులు చెల్లించాల్సిన కేసీఆర్ ఇస్తలేడు మేము వచ్చిన వెంటనే ఇస్తామని చెప్పి మళ్లీ మోసం చేసే పరిస్థితిని ఏర్ప రిచినాడనీ తెలిపారు. అలాగే మా బాధలు చెప్పుకోవడం కోసం వెళ్తుంటే అర్ధరాత్రి వచ్చి అక్ర మంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. ఇలా అరె స్టు అయిన వారిలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు తుమ్మనపల్లి మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, రాం పూర్ మాజీ సర్పంచ్ మనోహర్, ధర్మరాజుపల్లి మాజీ సర్పంచ్పాకాల లక్ష్మారెడ్డి, కాట్రపల్లి మాజీ సర్పంచ్ నిరోషా కిరణ్, వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ తిరుమల తిరుపతి తదితరులు ఉన్నారు.

### అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ ఆధ్వర్యంలో 58 రోజులు సేవలు అందిస్తున్న మణుగూరు నివాసి సైదా బాబు నాయుడు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 09** :శబరిమల నరణంతోడు ప్రాంతంలో కొనసా గుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 58 రోజులు సేవాలు అంది స్తున్న మణుగూరు నివాసి సైదా నాయుడు ఈ రోజు శబరిమల మేల్ శాంతి బ్రహ్మశ్రీ అరుణ్ కుమార్ నం బత్రి దివ్య హస్తమూలతో మాల ధారణ చేయడం అయ్యప్ప దీక్ష ప్రారం భించారు మరియు బ్రహ్మశ్రీ రాజీవర్ తంత్రి, మాలికపురం మేల్ శాంతి బ్రహ్మ శ్రీ వాసుదేవన్ నంబత్రి ఆశీస్సులు పొందడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలియచేయడం జరిగింది

## ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మాన



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 09 :**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా అవార్డు గ్రహీత ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్ల పట్టణానికి చెందిన మిత్ర బృందం ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా మిత్రబృందం మాటా్లడుతూ కోరుట్ల ప్రాంతంలో ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత కొన్ని సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు.

ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ గంగుల రాంగోపాల్, మిత్రబృందం తోకల రమేష్, పోతని ఆది మల్లయ్య, సిరిపురం గణేష్, చంద్రమోహన్, రిపోర్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో బయాలజీ టాలెంట్ టెస్ట్



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 09 :** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు బయాలజీ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రధానోపా ధ్యాయులు కృష్ణ మోహన్ రావు నేతృత్వంలో కోరుట్ల మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులతో పాటు స్థానిక విద్యార్థుల చే తెలుగు ఆంగ్ల మాధ్యమాల్లో నిర్వహించిన ఈ బయాలజీ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశా మన్నారు. తెలుగు మీడియం బయాలజీ టెస్టులో మొదటి బహుమతిగా, రెండవ బహుమతిగా కోరుట్ల కు చెందిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మేఘన, శ్రావణీలు గెలుచుకోగా, ఇంగ్లీష్ మీడియం నుండి అక్షయ జోగిని పల్లి, సాయి దీప్ మోహన్ రావు పేట్ మొదటి రెండవ బహు మతులు గెలుపొందారు. విజేతలకు కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేషం, బయో సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు వీర బత్తిని రాజగోపాల్ బహుమతులను అందజేసి విద్యార్థులను అభిన ందించారు ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు జగిత్యాల జిల్లా స్థాయిలో డిసెంబర్ 18 నిర్వహించే టెస్టులకు హాజరవుతారని మండల కన్వీనర్ కోగిల కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మూర్తి, ప్రభాకర్, రమేష్, శాంత కుమారి తదితరులు ఉన్నారు

## న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కి భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీ ఎంపిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 09 :**డిసెంబర్ 16 నుంచి 19 వరకు న్యూఢిల్లీలో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ( ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్) మోడెం వంశీ ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి మాట్లాడుతూ, గతంలో మోడెం వంశీ మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మరియు సౌత్ ఆఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకాలు సాధించడమే కాకుండా స్ట్రాంగ్ మెన్ టైటిల్ ను కూడా గెలుచుకోవడం జరిగింది.ఈ పోటీలకు ఎంపికైన మోడెం వంశీని, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) పట్టణంలోని పలు క్రీడా సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు అభినందించడం జరిగింది.

సైదులు, సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు

## తప్పతాగి దొంగతనం చేసినదగ్గరే నిద్రలోకి దొంగ.. తెల్లారి ఏమైందంటే..!



**హైదరాబాద్:**ఓ దొంగ ఫూటుగా మద్యం సేవించి దొంగతనానికి వెళ్లాడు. పని పూర్తయిన తర్వాత వెంట తీసుకెళ్లిన మద్యం సేవించి మత్తులో అక్కడే నిద్రపోయాడు. మరుసటి తెల్లగా తెల్లవారినా అతడు నిద్రలేవలేదు. ఉదయం గ్రామ స్తులు దొంగను పట్టుకుని చితకబాదారు. ఊర్లోని ఓ చెట్టుకు తలకిందులుగా వేలాడ దీశారు. రాజస్థాన్‌లోని బుండి గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన ఈ ఘటన ప్రస్తుతం వైరల్ అవుతోంది.వివరాల్లోకి వెళ్తే.. బుండి గ్రామానికి చెందని హన్సరాజ్ అనే వ్యక్తి ఊరు శివార్లలోని పొల్లాల్లోకి వెళ్లి కరెంటు వైర్లు దొంగిలించాడు.

# సపానదేవ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం




**పటాన్ చెరు** : పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ సపానదేవ్ ఆధ్వర్యంలో పటాన్ చెరు జిల్లా పరిషత్ హై స్కూల్ 1971-1972 ఎస్ఎస్ సి బ్యాచ్ కు సంబంధించి ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం పట్టణంలోని ముదిరాజ్ భవన్ లో నిర్వహించారు. ఈ సమ్మేళనంకు పదో తరగతి 1971-1972 సంవత్సరంలో చదువుకున్న స్నేహితులందరూ విచ్చేశారు. గత ఇన్ని సంవత్సరాలలో వారి యొక్క అనుభవాలను, జ్ఞాపికలను గురించి చర్చించుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత వారు అందరూ కలవడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ సపానదేవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. చాలామంది వ్యాపారం, ఉద్యోగాలలోను స్థిరపడి ఉండాలని, పదవ తరగతిలో చదువుకునేటప్పుడు చేసిన అల్లర్లు గుర్తు చేసుకున్నారు. తమతో చదువుకున్న కొంతమంది చనిపోవడంతో బాధ వ్యక్తం చేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అన్నారు. తమ1971-1972 పదవ తరగతి బ్యాచ్ కు సంబంధించి ఏదైనా మంచి కార్యక్రమాన్ని నిర్వహించాలని అనుకున్నామని, 1971-1972 పదో తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఒక స్వచ్ఛంద సేవ సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని అనుకున్నామని మాజీ కార్పొరేటర్ సపానదేవ్ తెలిపారు. ఆత్మీయ సమ్మేలానికి విచ్చేసిన మిత్రులకు శాలువాతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాణిక్ ప్రభు, బసవేశ్వర్, గోపాల్ రెడ్డి, విశ్వనాథం, ఎంజాల ముత్యం, తదితర స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత**



**పటాన్ చెరు** :ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీకి చెందిన గంగాధర్ రెడ్డి కుమారుడు సాయి కిరణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. బాలుడు చికిత్స కోసం మంజూరైన 2 లక్షల 50వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని సోమవారం ఎంఎల్ఏ జిఎంఆర్ బాలుడు తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు అంతిరెడ్డి, భాస్కర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను ప్రోత్సహిద్దాం..



**పటాన్ చెరు,** ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరగారి రమణ అన్నారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ మండల పరిషత్ పాఠశాలకు తెల్లాపూర్ లోని బ్లూఫిల్డ్ నివాసం ఉండే వ్యాపారవేత్త కోటేశ్వరరావు తన సొంత నిధులతో ఆరు కంప్యూటర్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యా ప్రతి కోసం కోటేశ్వరరావు తన సొంత డబ్బుతో కంప్యూటర్లను అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం కంప్యూటర్ దాత కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని లక్ష్యంతో తన సొంత నిధులతో ఆరు కంప్యూటర్లను ఇవ్వడం జరిగిందని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రోత్సహిస్తే అనేక అద్భుతాలను సృష్టిస్తారని తెలిపారు. ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని తెలిపారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చిన్ననాటి నుంచి కంప్యూటర్ విద్యను అందిస్తే వారి బంగారు భవిష్యత్తుకు బాటవైసినవారమవుతామని తెలిపారు. ప్రతి ఒక్కరు తమకు చూసిన విధంగా ప్రభుత్వ పాఠశాల చదివి విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.

# 350 పేటెంట్ హక్కులు పొందిన ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్

**(10 డిసెంబర్ : ప్రఖ్యాత శాస్త్రవేత్త "ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి" సందర్భంగా)**

స్టాక్‌హోమ్, స్వీడెన్‌లో 21 అక్టోబర్ 1833న కరోలినా – ఇమాన్యుయేల్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించిన ప్రపంచ ప్రఖ్యాత స్విడీష్ రసాయన శాస్త్రవేత్త, ఇంజనీర్, డైనమైట్ విస్ఫోటక రసాయనాన్ని కనుగొన్న పారిశ్రామికవేత్త, నోబెల్ బహుమతులను వ్యవస్థాపకుడు ఆల్ఫ్రెడ్ నోబెల్ తన ప్రేరణాత్మక 63 ఏండ్ల జీవితంతో ప్రపంచాన్ని ప్రభావితం చేసి డిసెంబర్ 10, 1896న మరణించారు.

పిల్లవాడిగా పలు అనారోగ్యాల బారిన పడినప్పటికీ తల్లి మార్గదర్శకత్వం, ప్రేరణతో సృజనశీల మేధో వికాసంతో నవ్య ఆలోచనలకు పునాదులు వేశారు. 1837లో తండ్రి రష్యాకు తరలి వెళ్లడంతో నోబెల్ కూడా 1842లో రష్యాకు మకాం మార్చారు. తండ్రి విస్ఫోటన రసాయనాల వ్యాపారంలో స్థిరపడడంతో నోబెల్ విద్యాభ్యాసం ప్రైవేట్ ట్యూటర్ సహాయంతో సాగింది. 16 ఏండ్ల వయస్సు నాటికే రసాయన శాస్త్రవేత్తగా తన సత్తా చాటిన ఆల్ఫ్రెడ్ నోబెల్ పలు భాషల్లో (ఇంగ్లీష్, ఫ్రెంచ్, జర్మన్, రష్యన్, స్వీడిస్) పట్టు సాధించారు.

**350 పేటెంట్లు పొందిన సైంటిస్ట్ ఆల్ఫ్రెడ్ నోబెల్:**

1850లో పారిస్‌లో రసాయనశాస్త్ర అధ్యయనానికి మకాం మార్చిన నోబెల్, తర్వాత యూఎస్‌లో కూడా తన పరిశోధనలు కొనసాగించారు. 1852లో తిరిగి రష్యాలో ఉన్న తన తండ్రి పరిశ్రమలో చేరి క్రిమిసన్ యుద్ధ సమయంలో మిలిటరీ పరికరాలు తయారు చేయడంలో నిమగ్నం అయ్యారు. 1856లో యుద్ధం అనంతరం తమ ఉత్పత్తులకు గిరాకీ తగ్గడంతో నష్టాల పాలు కావడం, 1859లో దివాళా తీయడం జరిగింది. తమ కుటుంబం తిరిగి స్వీడన్ తరలడంతో ఆల్ఫ్రెడ్ నోబెల్ ఒక చిన్న ప్రయోగశాలలో తన విస్ఫోటన రసాయనాల పరిశోధనలు ప్రారంభించడంతో గన్ పౌడర్ లాంటి బ్లాక్ పౌడర్, ద్రవ నైట్రోగ్లిజరిన్ తయారీలో కృతకృత్యులు అయ్యారు. తన పరిశోధనలు కొనసాగించిన నోబెల్ 1867లో "డైనమైట్"ను కనుగొని ప్రపంచ ఖ్యాతి గడించారు. తన పరిశోధనలు కొనసాగిస్తూ బ్లాస్టింగ్ జిలెటిన్, బాలిస్టైట్, ఆర్టిఫీసియల్ సిల్క్, బోఫార్స్ లాంటి పలు రసాయనాలను రూపొందించడమే కాకుండా దాదాపు 350 పేటెంట్స్ నమోదు చేయగలిగారా.

**నోబెల్ పురస్కారాల వ్యవస్థాపకుడు:**

తను తయారు చేసిన విస్ఫోటక రసాయనాలను మానవ విధ్వంసానికి వినియోగించడంతో నిరాశకు లోనైన ఆల్ఫ్రెడ్ నోబెల్ తన వీలునామా ద్వారా దాతృత్వం, మానవీయ కోణ ప్రదర్శనతో తన సంపాదనతో అంతర్జాతీయ స్థాయి "నోబెల్ బహుమతులు" ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. పలు అనారోగ్యాల కారణంగా 10 డిసెంబర్ 1896న ఇటలీలో మరణించారు. వివాహం చేసుకోకుండా ఒంటరి వాడిగా పరిశోధనలు కొనసాగించడం, 90కి పైగా విస్ఫోటక రసాయనాల పరిశ్రమలు నడపడే స్థాయికి ఎదగడం మనందరికీ, ముఖ్యంగా నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నది. రసాయన శాస్త్రంలో చేసిన కృషిని గుర్తించిన అంతర్జాతీయ రసాయన శాస్త్ర సమాజం కృత్రిమ మూలకం "నోబెలియం" అని నామకరణం చేయడం మనకు తెలుసు. నేడు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మెడిసిన్ రంగాలతో పాటు పీస్, లిటిరేచర్, ఎకనమిక్స్ రంగాల్లో కూడా ప్రతి ఏట ప్రతిష్టాత్మక నోబెల్ పురస్కారాలను నోబెల్ చనిపోయిన 5 ఏండ్ల తర్వాత 1901 నుంచి అందించడం చూస్తున్నాం. 1888లో ఫ్రెంచ్ వార్తగా పత్రిక వ్యాసంలో ఆల్ఫ్రెడ్ నోబెల్‌ను "ది మర్చంట్ ఆఫ్ డెత్" శీర్షికగా ప్రచురించడం గమనార్హం. "డైనమైట్ కింగ్"గా ఖ్యాతి గడించిన నోబెల్ పేరున శాంతి బహుమతిని నెలకొల్పడం విశేషం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# ఏ దేశంలో చూసినా ఏమున్నది గర్వకారణం – ఎక్కడ చూసినా మానవ హక్కుల హననమే !

**(10 డిసెంబర్ "మానవ హక్కుల దినోత్సవం" సందర్భంగా)**

1948లో ఐరాక సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానం "యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హూమన్ రైట్స్" ప్రకారం ప్రతి ఏట 10 డిసెంబర్‌న "మానవ హక్కుల దినోత్సవం(హూమన్ రైట్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. మానవ హక్కుల దినం-2024 థీమ్‌గా "మన హక్కులు, మన భవిష్యత్తు, ఈ క్షణమే" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం, అవగాహన చేస్తున్నారు. పౌర సమాజ సమగ్రాభివృద్ధికి మానవ హక్కుల పరిరక్షణ చర్యలతో ప్రపంచ శాంతి సౌభాగ్యాల స్థాపనకు తోడ్పడతాయి. అసమానతలను రూపుమాపడానికి మానవ హక్కులను గౌరవించడం మన కనీస ధర్మం. మానవ హక్కుల దినం కేంద్రంగా హక్కుల ఉల్లంఘనలను నివారించడం, సంరక్షణ, సకారాత్మక మార్పులను తీసుకురావడం జరగాలి. మానవ హక్కులను బలోపేతం చేయడం అంటే మరింత శాంతియుత సమాజ స్థాపనకు ఊపిరి పోయడమే అని తెలుసుకోవాలి.

**మానవ హక్కులను గౌరవించడం అంటే ఉజ్వల భవిష్యత్తును కాంక్షించడమే:** పేదల శ్రమ దోపిడీ, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా, ఆకలి చావులు, యుద్ధాల్లో పిల్లలను వినియోగించడం, భౌతిక హింస, స్వేచ్ఛను హరించడం, మారణహోమాలు, లైంగిక వేధింపులు, మానవీయ చేయూత ఇవ్వకపోవడం, కనీస అవసరాల కొరత, వివక్ష పాలన, లింగ అసమానతలుఅకారం అరెస్టులు, హత్యలు, మత ఘర్షణలు, గొంతు నొక్కడం, పని కల్పించకపోవడం, చట్టాల ఉల్లంఘనలు, మహిళలు/బాలికపై వేధింపులు, నిర్బంధించడం లాంటి పలు అంశాలు మానవ హక్కుల హననంలోకి వస్తాయి. నేటి ప్రపంచం పలు సంక్షోభాలమయం. యుద్ధాలు, సగం ఘర్షనలు, వాతావరణ మార్పులు, అసమానతలు రాజ్యమేలుతున్న వేళ మానవ హక్కులు అనాథలుగా బిత్తరపోతున్నాయి, కనీస మానవ హక్కులకు విఘాతం కలుగుతున్నది. మానవ హక్కులు మానవాళిని ఏకం చేస్తాయి. మానవ హక్కుల పరిరక్షణతోనే ఆశావహ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. హక్కుల దుర్వినియోగం, ఉల్లంఘనలు, అమానవీయ పోకడలతో నేటి సమాజం దుఃఖమయంగా, దయనీయంగా మారడం చూస్తూ చలించి పోతున్నాం. మానవ హక్కులను కాపాడడం అంటే మనల్ని మనమే గౌరవించుకోవడం అని అర్థం చేసుకోవాలి. అన్ని వర్గాల ప్రజల సమ్మిళిత అభివృద్ధి సాధనకు మానవ హక్కులను గౌరవించడం తప్పనిసరి. మానవ హక్కులతో వ్యక్తులు బలోపేతం కావడం, సమాజంలో శాంతి నెలకొనడం ఫలిస్తాయి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి** : సంగారెడ్డి కలెక్టరేట్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 74 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలనుఅదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, ఆర్డీఓ రవీంధర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అదానీతో సీఎం రేవంత్‌రెడ్డి చీకటి ఒప్పందాలు

**మేము అక్రమాలను బయటపెడుతామనే అడ్డుకుంటున్నారు : మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్, డిసెంబర్9 :** అదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే, రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. అదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయమన్నారు. వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలుపుతుంటే అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు అని హరీశ్‌రావు తెలిపారు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి, పార్లమెంట్‌లో రాహుల్, ప్రియాంకలు అదానీ, మోడీ బాయి బాయి అనే స్లోగన్స్ తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి..? నువ్వు తప్పు చేసినవు కాబట్టే మేం ప్రశ్నిస్తామని మీరు భయపడుతున్నారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# ఎంత మందని కనాలో కూడా మీరే నిర్ణయిస్తారా?

ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణ త్వం? నరజాతి చరిత్ర సమస్తం రణరక్త ప్రవాహసిక్తం' అన్నారు మహాకవి శ్రీశ్రీ. రక్తం ఏరులైపారు తున్నా, బాంబులకు శరీరాలు శకలాలుగా మారుతున్నా? ఆగని హక్కుల పోరాటం. కొండలు గుట్ట ల్లోని విలువైన ఖనిజాల కోసం హక్కుల హననం ఒకవైపు, మతం పేరుతో మైనార్టీల హక్కులపై నిరంతర దాడి మరోవైపు? యధేచ్ఛగా సాగిపోతోంది. గాజా నుంచి మణిపూర్ వరకూ సాగుతోన్న మారణహోమం మనకిదే గుర్తు చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా నేడు మానవ హక్కులపై దాడి జరుగుతోంది. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకు గురవుతూనే వున్నారు. యుద్ధం జరుగుతున్న ప్రతిచోటా మొదటి బాధితులు బాలలు, మహిళలే. ఎవరినీ చిత్ర హింసలకు గురిచేయరాదు. ఎవరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదని ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల పత్రం స్పష్టం చేస్తోంది. అందరి హక్కులు కాపాడతామని ఐరాస సభ్యదేశాలు సంకల్పం తీసుకున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తోన్న జాతి హననంపై ఐక్యరాజ్యసమితితో పాటు మానవహక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా? మానవ హక్కుల పరిరక్షకులుగా ఫోజు పెట్టే అమెరికా కానీ, ఇతర పశ్చిమ దేశాలు కానీ ప్లలెత్తు మాట అనడంలేదు. మరోవైపు, మణిపూర్ తగలబడుతోంటే భారత్‌లో ప్రజాస్వామ్యం విలసిల్లుతోందని గొప్పలు చెప్పుకుంటూ విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా కలిగిన భారత్ ఇప్పటికే ఆహార అభద్రత, పర్యావరణం, నిరుద్యోగం, పిల్లల్లో రక్తహీనత వంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇది చాలదన్నట్లు? ఇకనుంచి కొత్త జంటలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు.. అస్సాంలో బీఫ్ తినడంపై నిషేధం విధించింది అక్కడి బిజెపి ప్రభుత్వం. వాస్తవానికి అక్కడ బీఫ్ తినడం నిషేధం కాదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక హిందువు ఇంటిని ఓ ముస్లిం డాక్టర్ కొనుక్కున్నాడని నానాయాగీ చేసి, ఆ ఇంటిని తిరిగి ఇప్పించేశారు. దేశంలో ప్రతిరోజూ? ప్రతిచోటా హక్కుల ఉల్లంఘన సాగిపోతూనే వుంది. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో, ఏ యిల్లు కొనుగోలు చేయాలో? చివరకు ఎంతమంది బిడ్డలను కనాలో కూడా వారే నిర్ణయించేస్తూ? హక్కులను పాతరేస్తున్నారు. 'మన పోరాటం డబ్బుకోసం కాదు, అధికారంకోసం కాదు? స్వేచ్ఛ, మానవత్వ పునరుద్ధరణలే మన లక్ష్యాలు' అంటారు అంబేద్కర్. సృష్టిలోని ప్రతి వ్యక్తికీ హక్కులుంటాయి. ఒక వ్యక్తి అభివృద్ధి సాధించాలంటే, ఆహారం, విద్య, వైద్యం, నైపుణ్యం, స్వేచ్ఛ వంటి సదుపాయాలతో పాటు ముఖ్యంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ వుంటుంది. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మానవీయ విలువలను సమర్థించే ప్రజాస్వామ్య వ్యవస్థలో కనుమరుగవుతున్న ఈ హక్కుల కోసం పోరాటం చేయాల్సివస్తోంది. సమానత్వం, భావప్రకటన, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ప్రసాదించిన హక్కులు. ఒక వ్యక్తి హుందాగా, స్వేచ్ఛగా బతకడానికి అవి కనీసావసరం. ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం. అణచివేతలేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ప్రతి యేడాది డిసెంబర్ 10ని 'మానవహక్కుల దినోత్సవం'గా ప్రపంచమంతా పాటిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి, విధ్వంసం నుంచి కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి. మానవ హక్కులను పరిరక్షించాలి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కబడ్డి అసోసియేషన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరెడం ఇవ్వడం జరిగింది



**గుర్రంపోడు : డిసెంబర్ :09** : తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గడిల శ్రీకా ంత్ అలాగే ప్రధాన కార్యదర్శి ఊసిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కబడి అసోసియేషన్ స్పోర్ట్స్ కోడ్ అనుస ంధానంగా పనిచేస్తున్నటువంటి నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వెంకట్రాం మరియు కార్యవర్గ సభ్యులు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా పాటిల్ కలెక్టర్ కార్యాలయంలో మెమోరెండం ఇవ్వడం జరిగింది.విషయం గత 40 సంవత్సరాలుగా కబడ్డీ అసోసియేషన్ నడుప ుతున్నటువంటి సభ్యులను సుప్రీంకోర్టు ఏ కె ఎఫ్ ఐ స్పోర్ట్స్ కోర్టు ప్రకారం టూ టైమ్స్ కంటే ఎక్కువ రోజులు అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా కొనసాగడానికి వీలు లేదు అని సుప్రీం కోర్ట్ ధర్మసనం తీర్పు ఇవ్వడం జరిగింది.కావున ఇప్పటినుంచి గవర్నమెంట్ నిర్వహి స్తున్నటువంటి ఎలాంటి స్పోర్ట్స్ ఈవెంట్స్ కబడ్డీ సంబంధించిన సబ్ జూనియర్ జూనియర్ సీనియర్స్ కబడ్డీ క్రీడలను నిర్వహించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరడమైనది. ఈ యొక్క కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తలారి యాదన్న, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు రుద్రాక్ష నరసింహ, బాలు , వెలుగు శంకర్, లక్ష్మణ్ చారి,తదితరులు పాల్గొని మెమోరండం సమ ర్పించడం జరిగింది .ఇట్టి విషయాన్ని డి ఎస్ డి ఓ కుంభం నర్సిరెడ్డి కూడా మెమోరండం ఇవ్వడం జరిగింది.

## తడిసిన పత్తి,వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 09,** :జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కి సీపీఎం పార్టీ ఆధ్యర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది...జిల్లాలో ఇటి వల కురిసిన వర్షాల వలన రైతుల పంటలు చాలా దెబ్బ తిన్నాయనీ దీని వలన రైతులకు అపర నష్టం వాటిల్లింది అని రైతులను ప్రభుత్వమే అదుకొనేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ నాయకులు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో పత్తి పంట మొదటి స్థానంలో ఉంటుందని, అదే సందర్భంలో వరి కూడా,ప్రధానంగా ఉంటుంది అని అన్నారు. రెండు రోజులుగా కురిసిన వర్షానికి వరి,పత్తి వర్షాల వలన తడవడం వలన రైతులకు చేతికి వచ్చిన పంట వర్షాల వలన తీవ్ర నష్టం జరిగింది. కావున జిల్లా లో వర్షాల వలన తడిసిన పత్తి, వరి పంటను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం.ఆనంద్ కుమార్, రాజేందర్ ఉన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న 6 పశువుల పట్టివేత ఎస్సై కొమరయ్య ఆధ్వర్యంలో





**పెంచికల్ పేట్,:డిసెంబర్ 09:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలం కేంద్రం లోని ఎల్కపల్లి నుండి అక్రమంగా రవాణా చేస్తున్న 6పశువులను పట్టుకున్న పోలీసులు. ఎస్సై కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం..... ఎల్కపల్లి నుంచి హైదారాబాద్ కు తరలిస్తున్న 6 పశువలను ప్రభుత్వ పాఠశాల వద్ద నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం ఉదయం 3 గంటల ప్రాంతంలో పట్టుకున్నారు. రాస్పల్లి గ్రామానికి చెందిన బులేరో డ్రైవర్ అంబిలపు శ్రీకాంత్, జాడీ రవీందర్, చిట్యాల సత్యనారాయణ అను ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పశువులను గోషలకు తరలించారు.

## కస్తూరిబా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి జిల్లా విద్యా శాఖ అధికారికార్యాలయంలో వినతి పత్రం

**తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘము ఆధ్వర్యంలో**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 09,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న కస్తూరిబా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏడి గ్యాన్మెల్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కస్తూరిబా ఎస్ఓ లు మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని, భావి భారత పౌరులుగా విద్యార్థులను దిద్దే తాము ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహిస్తున్నామన్నారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలోని విద్యా రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ఎన్నో ఏళ్లు గా చాలీచాలని, వేతనాలతో పనిచేస్తున్నామని ఇప్పటికైనా తమను గుర్తించి ఆదుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర శిక్ష సిబ్బందిని విద్యాశాఖలో విలీనం చేసి తమను రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూపాయలు 10 లక్షల వరకు, ఆరోగ్య భీమా సైతం 10 లక్షల వరకు సౌకర్యం కల్పించాలనే తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రతినిధులు నలంద, నాగసుధ ,అరుణ, స్వప్న, పవిత్ర, ప్రవీణ ,సుమలత, రమాదేవి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ సంస్థాగతజిల్లా సమావేశం



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్నగర్ : డిసెంబర్ 09,** : కాగజ్నగర్ మైనార్టీ ఫంక్షన్ హాల్లో అనుబంధం సంఘాల ఆసిఫాబాద్ జిల్లా నూతన నిర్మాణం జిల్లా సమీక్ష సమావేశం. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొంద్ర బ్రహ్మయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించిడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాబుర్రి సతీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జి హాజరై మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధం కావాలి. మాదిగలు గ్రామస్థాయిలో నూతన నిర్మాణం చేపట్టాలి.పల్లెలను దండోరా ఉద్యమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలి.
ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న గడ్డం వివేక్ వెంకటస్వామి నీవు ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు గడ్డమీద నీ అంతూ చూస్తాము.ఖబర్దార్ వివేక్ వెంకటస్వామి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల సౌతి తల్లి ప్రేమకు లొంగిపోవద్దు.సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చిన్న మాటను నిలబెటు ్టకోవాలి.కాంగ్రెస్ అంటేనే కాలయాపన అన్నట్టు మాలల ఒత్తిడికి తలొగ్గి ముఖ్యమంత్రి, మాటలతో మాదిగలను మభ్యపెడుతూ, ఉద్యోగాలు రాకుండా జాతికి ద్రోహం చేస్తున్నారని, ద్రోహం చేస్తున్న వాళ్లకు తగిన గుణపాఠం చెప్పేందుకు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు. రేవంత్ రెడ్డినీ నమ్మితే ఎంత ద్రోహం చేస్తాడో మొన్నటికి మొన్న టీచర్ ఉద్యోగాల నియామకాలతో రుజువైందని, ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను కూడా రాకుండా కుట్రలు చేస్తున్నా, మౌనం వహించడం కాదు భవిష్యత్తు తరాల బ్రతుకు కోసం యుద్ధం చెయ్యాల్సిందేనని అందుకు సైన్యాన్ని సమరానికి సమాయత్తం చేసేందుకు సమస్త గతంగా నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. కోటి మంది మాదిగలతో మాదిగ ధర్మ యుద్ధ యుద్ధానికి సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జాతి ఉప కులాలు కు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవరు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పిట్టల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఇప్ప నాగేష్ మాదిగ,అడ్డూరు శ్రీనివాస్, మాదిగ,తోటపల్లి సత్తయ్య, గోలేటి శ్రీశైలం, ఎం ఎస్ పి ఆరెపల్లి వెంకటేష్ మాదిగ, తోటపల్లి సత్తయ్య,పెగడపల్లి తిరుపతి, లింగంపల్లి, దుర్గయ్య, ఇప్ప శేఖర్,దాసరి బానయ్య, ఆరెపల్లి లక్ష్మయ్య ,కొంద్ర రవి, నక్క శేఖర్, పెగడపల్లి, బాలయ్య, నిట్టూరి రాజేష్, ఆరేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ గ్రూప్ బిల్డర్స్ అండ్ డెవలర్స్ ఆధ్వర్యంలో నిత్య అల్పాహారం

**ప్రతియేడు వందలాది మంది స్వాములకు నిత్య అల్పాహారం**





**ఎల్బీనగర్: డిసెంబర్ 09** :మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు, భవాని, ఆంజనేయ స్వాము లకు మండల కాలం పాటు నిత్య అల్పా హారాన్ని ఎస్వీ గ్రూప్ బిల్డర్స్ డెవలర్స్ ఆధ్వర్యంలో చంపాపేటలో ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వందలాది మంది స్వాములకు నిత్య అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పుల్లూరి ఉపేందర్ గుప్త గురుస్వామి మాట్లాడుతూ పొద్దంత కష్టపడి వచ్చి పూజలు చేసుకుని వంట చేసుకోలేని స్వాముల కోసం తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతియేడు స్వాములకు నిత్య అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిత్య అల్పాహారం ఏర్పాటుకు సహకారం అందించిన వారికి నిర్వాహకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గొల్ల గోపాల్ యాదవ్ గురుస్వామి, అనంతకృష్ణ, ఎర్రం శ్రీనివాస్, స్వాములు శేరి శ్రీకాంత్ గుప్త, మాల్యాద్రి, రవికుమార్ యాదవ్, బీరప్ప, మనోహర్, సుధీర్, శరత్ చంద్ర, అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

## బయలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన ఉప్పరపల్లి విద్యార్థులు కల్లేపు శ్రీజ, సాత్విక్

**విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకొని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి: స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ**



**చెన్నారావుపేట,9 డిసెంబర్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ, ద్వితీయ రెండు స్థానాలు ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించారని చెన్నారావుపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ, బయలాజికల్ సైన్స్ ఫోరం సమన్వయకర్తలు చిప్ప పరమేశ్వర్, కిషోర్ తెలిపారు.ఉప్పరపల్లి పదవతరగతి విద్యార్థి కల్లెపు శ్రీజ ప్రథమ స్థానాన్ని, కల్లెపు సాత్విక్ ద్వితీయ స్థానాన్ని పొందారని వీరు ఈ నెల 18వ తేదీన జిల్లా స్థాయిలో వరంగల్ లోనిర్వహించే టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం పాపమ్మ మాట్లాడుతూ: విద్యార్థులు టాలెంట్ టెస్టులలో పాల్గొని, తమ విజ్ఞానాన్ని పెంపొందించుకొని, భావి భారత శాస్త్రవేత్తలుగా రూపొందాలని కోరారు. కంప్యూటర్ యుగంలో శాస్త్ర విజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతుందని, పాఠశాల స్థాయిలోనే సైన్స్ పై అనురక్తిని పెంచుకొని వివిధ రకాల పోటీ పరీక్షలలో పాల్గొనాలని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. గైడ టీచర్లుగా వ్యవహరించిన ఉప్పరపల్లి బయాలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు రాగి శశిధర్, గజవెల్లి సుందర్ లను అభినందించారు.బయలాజికల్ ఫోరం టాలెంట్ టెస్ట్ ను సమన్వయకర్తలు చిప్ప పరమేశ్వర్, కిషోర్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయులు రవి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**క్రైమ్ డిపార్ట్మెంట్ ఎస్.ఐ. శివ**



**హన్మకొండ:9 డిసెంబర్** హన్మకొండ జిల్లా కేంద్రంలోని కుమార్ పల్లి మహిళ సమాఖ్య భవనంలో సోమవారం శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారు లకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూని యన్ బ్యాంక్ లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ:అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.అనంతరం సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ ఎస్.ఐ. శివ మరియు చరణ్, జహరుద్దీన్ లు మాట్లాడుతు: సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కే.యు. ఇంజనీర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.రమణ మరియు సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, వి.ఓ.ఏ.లు శారద, ప్రణీత, కోమల, సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారి 'పంబా ఆరాట్' మహోత్సవం

**అధిక సంఖ్యలో హాజరైన భక్తులు, ప్రజలు**



**వరంగల్: డిసెంబర్ 9,**శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్-నర్సంపేట వారి ఆధ్వర్యంలో నేడు నర్సంపేట పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో నిర్వహించిన పంబాఆ రాట్ మహోత్సవకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ. పెద్ది సుదర్శన్ రెడ్డి.అయ్యప్ప స్వామి భక్తుడిగా గత 21 సంవత్సరాలుగా మాదన్నపేట కట్టపై నిర్వహిస్తున్న పంబా ఆరాట్ మహోత్సవానికి మహా అన్నదాతగా పెద్ది సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, ప్రజాప్రతినిధులు, పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తోణాం లో గర్భిణులకు రగ్గుల పంపిణీ



**మన్యం పార్వతీపురం జిల్లా,సాలూరు,డిసెంబరు 9,** హెల్ప్ ఎవర్ హార్ట్ నేవర్ అనేది శ్రీ సత్యసాయి బాబా వారి సూక్తిని పాటిస్తూ సమాజ సేవ లో తమ వంతు భూమిక ను పోషిస్తున్నారు...తోణాంలో గర్భిణి స్త్రీలకు భోజనం శ్రీ సత్య సాయి సేవ సమితి సాలూరు ఆద్వర్యం లో ఎల్ ఐ సి వెంకటేశ్వరావు అందించారు. అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉన్న తరుణం కావడం చేత బలభద్రుని కృష్ణ 80 మంది గర్భిణీ స్త్రీలకు రగ్గులు పంపిణీ చేశారు.

## మృతురాలి కుటుంబానికి పదో తరగతి మిత్రులు 17500 వేల ఐదు వందల రూపాయల. ఆర్థిక సహాయం అందజేత



**వర్ధన్నపేట ప్రతినిధి డిసెంబర్ 9** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నారం గ్రామానికి చెందిన పర్శ శోభ వాళ్ళ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా వారి కూతురు తో పాటు చదువుకున్న తోటి పదవ తరగతి మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. మిత్రులు చేసిన ఆర్థిక సహాయానికి మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు 2008 %ూ 2009 ూాజ% బ్యాచ్ మిత్రులు మాట్లాడుతూ గత చాలా సంవత్సరాల నుండి తనతో పాటు చదువుకున్న స్నేహితుని కుటుంబంలో ఏలాంటి ఆపద వచ్చిన ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు...



**చెన్నారావుపేట:9 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన పులిశేరు రాజేందర్ కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల కాలంలో తుది శ్వాస విడిచారు. విషయాన్ని తెలుసుకున్న తోటి స్నేహితులు కలిసి దహన సంస్కారాలకు హాజరై డిజె, ఫ్లెక్సీలు సమకూర్చి దహన సంస్కారాల నిర్వహణ లో పాల్గొన్నారు. అనంతరం మిత్రుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని పదో తరగతి మిత్రుల ందరు కలిసి ఆర్థిక సహాయాన్ని సమకూర్చుకొని సోమవారం స్నేహితులు అందరు కలిసి తమ వంతు సహాయంగా రూ.20 వేల రూపాయలను నిరుపేద మిత్రుని కుటుంబానికి అందించారు.భవిష్యత్తులో కూడా వారు రాజేందర్ కుటుంబానికి అండగా ఉంటామని వారి కుటుంబానికి భరోసా కలిగించారు.ఈ కార్యక్రమంలో పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీలంకను క్లీన్‌స్వీప్ చేసి డబ్ల్యూటీసీ టేబుల్లో టాప్‌లోకి సౌతాఫ్రికా.. టీమిండియాకు ఇంకా ఛాన్సుందా?



వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల టేబుల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. శ్రీలంకను రెండు టెస్టుల సిరీస్ లో 2-0తో చిత్తు చేసిన సౌతాఫ్రికా ఒకేసారి టాప్ లోకి దూసుకెళ్లింది. ఇప్పటి వరకూ ఆ స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టింది. ఈ సిరీస్ విజయంతో సౌతాఫ్రికా మరొక్క టెస్టులో గెలిస్తే చాలు డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుతుంది.టాప్‌లోకి సౌతాఫ్రికా టీమ్ఆస్ట్రేలియా చేతుల్లో టీమిండియా రెండో టెస్టులో ఓటమి.. ఇటు శ్రీలంకపై సౌతాఫ్రికా క్లీన్ స్వీప్ తో డబ్ల్యూటీసీ పాయింట్ల టేబుల్ మారిపోయింది. తొలి స్థానంలోకి వెళ్లిన సౌతాఫ్రికా.. ఇప్పుడు పాకిస్థాన్ తో జరగబోయే రెండు టెస్టుల్లో ఒకదాంట్లో గెలిచినా ఫైనల్ వెళుతుంది.డిసెంబర్ 26 నుంచి సౌతాఫ్రికా, పాకిస్థాన్ రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. సఫారీలు ఫస్ట్ ప్లేస్ లోకి వెళ్లడంతో ఆస్ట్రేలియా రెండు, టీమిండియా మూడో స్థానంలోకి పడిపోయాయి. ఈ సిరీస్ ఓటమితో శ్రీలంక మాత్రం ఫైనల్ రేసు నుంచి దాదాపు తప్పుకున్నట్లయింది.డబ్ల్యూటీసీ పాయింట్ల టేబుల్ ఇలాసౌతాఫ్రికా ఈ డబ్ల్యూటీసీ సైకిల్లో 10 టెస్టులు ఆడి ఆరు గెలిచి, మూడు ఓడిపోయింది. ఒకటి డ్రా అయింది. 76 పాయింట్లు, 63.33 పర్సెంటేజ్ తో టాప్ లో ఉంది. ఇక ఆస్ట్రేలియా టీమ్ 14 మ్యాచ్ లు ఆడి 9 గెలిచింది. మరో నాలిగింట్లో ఓడగా.. ఒకటి డ్రా అయింది.102 పాయింట్లు, 60.71 పర్సెంటేజ్ తో రెండో స్థానంలో ఉంది. టీమిండియా విషయానికి వస్తే 16 టెస్టుల్లో 9 గెలిచి, ఆరు ఓడింది. ఒకటి డ్రా అయింది. 110 పాయింట్లు, 57.29 పర్సెంటేజ్ తో మూడో స్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో శ్రీలంక, ఇంగ్లండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ ఉన్నాయి.టీమిండియాకు ఇంకా ఛాన్స్ ఉందా?ఆస్ట్రేలియా చేతుల్లో రెండో టెస్టులో ఓడిపోవడంతో టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలకు పెద్ద దెబ్బే పడింది. ఇప్పుడు ఆస్ట్రేలియాతో జరగబోయే మిగిలిన మూడు టెస్టుల్లోనూ గెలిస్తే నేరుగా ఫైనల్ చేరుతుంది. ఒకవేళ ఒక మ్యాచ్ ఓడిపోయి ఇండియన్ టీమ్ 3-2తో సిరీస్ గెలిచినా.. ఫైనల్ ఛాన్స్ ఉంటుంది. అయితే అప్పుడు శ్రీలంకపై ఆధారపడాల్సి ఉంటుంది. ఆ టీమ్ తన హోమ్ సిరీస్ లో ఆస్ట్రేలియాను 2-0తో ఓడించాల్సి ఉంటుంది.సౌతాఫ్రికా మరొక్క మ్యాచ్ గెలిస్తే ఫైనల్ చేరుతుంది. మరో స్థానం కోసం ఇండియా, ఆస్ట్రేలియా మధ్య గట్టి పోటీ ఉంది. దీంతో ఫైనల్ రేసు రసవత్తరంగా మారింది. రెండు ఫైనల్ స్థానాల కోసం మూడు టీమ్స్ పోటీ పడుతున్నాయి. మరి సౌతాఫ్రికా, ఇండియా, ఆస్ట్రేలియాలలో ఫైనల్ చేరే టీమ్స్ ఏవో మరో నెల రోజుల్లో తేలనుంది.

# రోహిత్ శర్మ, షమి మధ్య గొడవ.. గాయం విషయంలో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం!





టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ షమి మధ్య గొడవ జరిగినట్లు తాజాగా వార్తలు వస్తున్నాయి. న్యూజిలాండ్ తో జరిగిన తొలి టెస్టు సమయంలో బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడెమీలో ఉన్న షమిని రోహిత్ కలిశాడని, ఆ సమయంలో ఇద్దరూ మాటామాటా అనుకున్నట్లు ఆ రిపోర్టు తెలిపింది.రోహిత్ శర్మ వర్సెస్ మహ్మద్ షమిరోహిత్ శర్మ, షమి మధ్య సంబంధాలు అంత బాగా లేవని దైనిక్ జాగరన్ రిపోర్టు ఒకటి వెల్లడించింది. న్యూజిలాండ్ తో బెంగళూరులో తొలి టెస్టు ప్రారంభానికి ముందు ఎన్సీఏలో ఉన్న షమిని రోహిత్ కలిశాడు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. షమి పూర్తి ఫిట్ గా లేడని, అతని మోకాలిలో వాపు ఉన్నట్లు చెప్పాడు. దీంతో షమికి కొత్త గాయం అయినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. దీనిపై షమి అసంతృప్తి వ్యక్తం చేశాడు. బెంగళూరు టెస్టులో టీమిండియా ఓడిన తర్వాత మరోసారి షమిని రోహిత్ కలిసిన సందర్భంలో ఇద్దరి మధ్యా వాగ్వాదం జరిగినట్లు దైనిక్ జాగరన్ రిపోర్టు తెలిపింది.“షమి ఎన్సీఏలో ఉన్నప్పుడు రోహిత్ ను కలిశాడు. అయితే తన గాయం పరిస్థితి, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్ కు అందుబాటులో ఉండటంపై మీడియాకు రోహిత్ ఇచ్చిన సమాచారంపై అసంతృప్తిగా ఉన్న షమి అతనితో వాగ్వాదానికి దిగాడు” అని ఎన్సీఏ వర్గాలు వెల్లడించినట్లు ఆ రిపోర్టు తెలిపింది.షమిపై తాజాగా రోహిత్ కామెంట్స్ ఇవీ..ఇక తాజాగా ఆస్ట్రేలియా చేతుల్లో రెండో టెస్టులో పది వికెట్లతో ఓడిన తర్వాత కూడా మరోసారి షమిపై రోహిత్ శర్మ స్పందించాడు. “అతని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం. ఎందుకంటే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడే సమయంలో షమి మోకాలిలో వాపు కనిపించింది. దీంతో అతడు టెస్టు మ్యాచ్ సంసిద్ధతకు దెబ్బ తగిలింది. మేము చాలా జాగ్రత్తగా ఉండాలనుకు ఁటున్నాం. అతన్ని తొందరపడి ఇక్కడికి తీసుకురావాలని అనుకోవడం లేదు. చాలా కాలం కావడంతో అతని విషయంలో 100 శాతం కంటే ఎక్కువ కచ్చితత్వం కోసం చూస్తున్నాం. అతనిపై ఒత్తిడి పెంచాలని భావించడం లేదు. కొందరు ప్రొఫెషనల్స్ అతని పరిస్థితిని గమనిస్తున్నారు. ప్రతి మ్యాచ్ చూస్తున్నారు. అతనికి ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి” అని రోహిత్ స్పష్టం చేశాడు.షమి పరిస్థితి ఏంటి?మహ్మద్ షమి తిరిగి వచ్చేది ఎప్పుడన్నదానిపై స్పష్టత లేదు. అతడు ఆస్ట్రేలియాకు వెళ్లడానికి అంతా సిద్ధంగా ఉన్నా ఇప్పటికీ బెంగాల్ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బెంగాల్ తరఫున ఆడుతూనే ఉన్నాడు. నేషనల్ క్రికెట్ అకాడెమీ నుంచి పూర్తి క్లియరెన్స్ లభించిన తర్వాతే షమికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది.ఆ లెక్కన మూడో టెస్టుకైతే షమి అందుబాటులో ఉండడు. మెల్‌బోర్న్ లో డిసెంబర్ 26 నుంచి ప్రారంభమయ్యే బాక్సింగ్ డే టెస్టుకు మాత్రం కనిపిస్తున్నాయి.

# ఆస్ట్రేలియాతో మూడో టెస్టుకి భారత్ జట్టులో 4 మార్పులు.. ప్రయోగాలకి ఇక చెక్!

ఐదు మ్యాచ్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా డిసెంబర్ 14 నుంచి గబ్బా మైదానంలో మూడో టెస్టు మ్యాచ్ జరగనుంది. ఆదివారం ముగిసిన అడిలైడ్ టెస్టులో 10 వికెట్ల తేడాతో ఓటమి భారత జట్టుకు సిరీస్‌లో పెద్ద ఎదురుదెబ్బగా చెప్పొచ్చు. ఈ మ్యాచ్‌లో ఓడిపోవడం ద్వారా ఐసీసీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాల్ని కూడా టీమిండియా సంక్లిష్టం చేసుకుంది. ఈ నేపథ్యంలో.. మూడో టెస్టులో పుంజుకోవాలంటే భారత్ జట్టు 4 మార్పులు చేయాల్సిన అవసరం ఉందని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. సిరీస్‌లో ఇక ప్రయోగాలు చేయకూడదని టీమిండియా మేనేజ్‌మెంట్ కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది.రోహిత్ మళ్లీ ఓపెనర్‌గాఆస్ట్రేలియా టూర్‌లో ఓపెనర్‌గా ఆడుతున్న కేఎల్ రాహుల్ ఘోరంగా విఫలం అవ్వడం లేదు. అలా అని గెలిపించే ఇన్నింగ్స్ కూడా అతను ఆడలేకపోతున్నాడు. అయితే.. కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా ఆడుతుండటంతో.. రోహిత్ శర్మ మిడిలార్డర్‌లో ఆడాల్సి వస్తోంది. అయితే.. ఇన్నాళ్లు ఓపెనర్‌గా ఆడిన హిట్ మ్యాన్.. మిడిలార్డర్‌లో అంత సౌకర్యంగా కనిపించడం లేదు. అడిలైడ్ టెస్టు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ అతను సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం అయ్యాడు. ఈ నేపథ్యంలో.. రోహిత్ శర్మని మళ్లీ ఓపెనర్‌గా ఆడించి.. కేఎల్ రాహుల్‌ని మిడిలార్డర్‌లోకి మార్చాలని మాజీ క్రికెటర్లతో పాటు టీమిండియా అభిమానులు



డిమాండ్ చేస్తున్నారు. దాంతో బ్యాటింగ్ ఆర్డర్‌లో ఈ రెండు మార్పులు ఖాయంగా కనిపిస్తోంది.జడేజాకి ఛాన్స్ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు పెర్త్ (తొలి) టెస్టులో భారత జట్టు అవకాశం ఇవ్వగా.. అడిలైడ్ టెస్టులో పింక్ బాల్‌తో అశ్విన్‌కి ఉన్న రికార్డ్ కారణంగా అతనికి ఛాన్స్ ఇచ్చారు. కానీ.. ఈ ఇద్దరూ అం చనాల్ని అందుకోవడంలో ఫెయిల్యయారు. దాంతో.. మూడో టెస్టుకి ఈ ఇద్దరినీ కాకుండా.. రవీంద్ర జడేజాకి ఛాన్స్ ఇవ్వాలని మాజీలు సూచిస్తున్నారు. బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ జట్టుకి జడేజా సహాయపడతాడు. ఆస్ట్రేలియా బ్యాటర్లు స్టీవ్ స్మిత్, లబుషేన్‌లపై జడేజాకి మంచి రికార్డ్ కూడా ఉంది.హర్షిత్ రాణాపై వేటుఆస్ట్రేలియా గడ్డపై భారత్ పేస్ దళం బలహీనంగా కనిపిస్తోంది. జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే నిలకడగా రాణిస్తున్నాడు. కానీ.. మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా పరుగులిచ్చేస్తూ.. ఆస్ట్రేలియాకి పుంజుకునే అవకాశాల్ని కల్పిస్తున్నారు. మరీ ముఖ్యంగా.. వేగం ఉన్నా.. సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో హర్షిత్ రాణా బౌలింగ్ చేయలేకపోతున్నాడు. ఎంతలా అంటే.. అడిలైడ్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లు బౌలింగ్ చేసిన రాణా 5.40 ఎకానమీతో ఒక వికెట్ తీయకుండానే 86 పరుగులు సమర్పించుకున్నాడు. బ్యాటింగ్‌లోనూ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ డకౌట్ అయ్యాడు. దాంతో.. హర్షిత్ రాణా స్థానంలో ఆకాశ్ దీప్‌కి ఛాన్స్ ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది.బ్యాటర్లు పాఠాలు నేర్చుకుంటారా?భారత్ జట్టు బ్యాటింగ్ విధానంలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉంది. అడిలైడ్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో ఏ బ్యాటర్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో కనీసం 70 బంతులు కూడా ఎదుర్కోలేకపోయారు. అలానే రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క బ్యాటర్ కూడా 50 బంతులు ఎదుర్కోలేదు. దాంతో.. కనీసం గబ్బా టెస్టులోనైనా బ్యాటర్‌లు పాఠాలు నేర్చుకోవాలని మాజీలు సూచిస్తున్నారు. డిసెంబరు 14 వరకూ సమయం దొరకడంతో..తెలిసిందే.

# హోటల్ గదుల్లో కూర్చోవడం కాదు.. రోహిత్, కోహ్లీలపై గవాస్కర్ ఘాటు వ్యాఖ్యలు

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్టు ఓడి సిరీస్‌ను 1-1 తో సమం అయ్యేలా చేసిన భారత పురుషుల క్రికెట్ జట్టుకు లెజెండరీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఘాటైన సందేశం ఇచ్చారు. హోటల్ గదుల్లో కూర్చుని సమయాన్ని వృథా చేయకుండా బయటికొచ్చి ప్రాక్టీస్ చేయాలని సీరియస్ కామెంట్ చేశారు. ఇకనైనా ఈ సిరీస్‌ను మూడు మ్యాచ్‌ల సిరీస్‌గా భావించి సీరియస్‌గా ఆడాలని హితవు పలికారు.

మూడు రోజులకే ముగిసిన రెండో టెస్టులో భారత్ ఏ కోశాన



కూడా ఆస్ట్రేలియాకు సరైన పోటీ ఇవ్వలేకపోయింది. మ్యాచ్ ఆద్యంతం ఆస్ట్రేలియాదే పైచేయిగా సాగింది. దాంతో మూడో రోజు రెండో సెషన్‌లోనే మ్యాచ్ ముగిసింది. భారత్ నిర్దేశించిన 19 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ వికెట్ నష్టపోకుండా ఛేధించింది. భారత్ 10 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో సీనియర్ క్రికెటర్‌లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలపై గవాస్కర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.‘ఇకనైనా ఈ సిరీస్‌ను మూడు టెస్టుల సిరీస్‌గా భావించి సీరియస్‌గా ఆడండి.

## రెడ్‌మీ నోట్ 14 ప్రో సిరీస్ కొత్త ఫోన్లు లాంచ్.. మంచి వీడియో క్వాలిటీ, సూపర్ బ్యాటరీ కెపాసిటీ

రెడ్‌మీ 14 నంబర్ సిరీస్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా రెడ్‌మీ నోట్ 14 సిరీస్ ఫోన్లు ఇండియాలో లాంచ్ అయ్యాయి. రెడ్‌మీ నోట్ 14 ప్రో, రెడ్‌మీ నోట్ 14 ప్రో ప్లస్ స్మార్ట్‌ఫోన్లను విడుదల చేశారు. రెడ్‌మీ నోట్ 14 ప్రో ప్లస్‌లో అతిపెద్ద 6200 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. నోట్ 14 ప్రో సిరీస్‌లోని రెండు ఫోన్లలో కంపెనీ కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ 2 సేఫ్టీని ఇచ్చింది. ఈ ఫోన్లన్నీ ఆండ్రాయిడ్ 14 ఆధారిత హైపర్ ఓఎస్‌తో పనిచేస్తాయి.రెడ్‌మీ ఈ-కామర్స్ సైట్ ఫ్లిప్ కార్ట్‌లో రెడ్‌మీ నోట్ 14 సిరీస్ సేల్‌కు అందుబాటులో ఉంటుంది. ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నుంచి ఈ ఫోన్లను కొనుగోలు చేస్తే ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. రెడ్‌మీ నోట్ 14 ప్రో, నోట్ 14 ప్రో ప్లస్ స్పెక్టర్ బ్లూ, టైటాన్ బ్లాక్, ఫాంటమ్ పర్పుల్(లెదర్ ఫినిష్) రంగుల్లో లభిస్తాయి.కంపెనీ నోట్ 14 ప్రో సిరీస్‌ను 5 వేరియంట్లలో విడుదల చేసింది. ఇందులో నోట్ 14 ప్రో ప్లస్ 3 వేరియంట్లు, నోట్ 14 ప్రో 2 వేరియంట్లలో ఉన్నాయి.రెడ్‌మీ నోట్ 14 ప్రో ప్లస్ మూడు వేరియంట్ల వివరాలురెడ్‌మీ నోట్ 14 ప్రో ప్లస్ బేస్ 8జీబీ ప్లస్ 128జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ .29,999.రెడ్‌మీ నోట్ 14 ప్రో ప్లస్ 8జీబీ ప్లస్ 256జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.31,999.రెడ్‌మీ నోట్ 14 ప్రో ప్లస్ టాప్ వేరియంట్ 12 జీబీ ప్లస్ 512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.34,999.రెడ్‌మీ నోట్ 14 ప్రో రెండు వేరియంట్ల వివరాలురెడ్‌మీ నోట్ 14 ప్రో బేస్ 8జీబీ ప్లస్ 128జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ .23,999.రెడ్‌మీ నోట్ 14 ప్రో 8జీబీ ప్లస్ 256జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.25,999.రెడ్‌మీ నోట్ 14 ప్రో ఫీచర్లుఈ ఫోన్ లో 6.67 అంగుళాల 1.5కే అమోఎల్ఈడీ డిస్‌ప్లే, కార్నింగ్ గొరిల్లా విక్టస్ 2 ప్రొటెక్షన్, 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ ఉన్నాయి. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 అల్ట్రా చిప్ సెట్‌తో వస్తున్న ఈ ఫోన్ మిడ్ రేంజ్ విభాగంలో మంచి పనితీరు కనబరుస్తుంది. కెమెరా విషయానికొస్తే రెడ్‌మీ నోట్ 14 ప్రోలో 50 మెగాపిక్సెల్ ప్రైమరీ సెన్సార్, 8 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్, 2 మెగాపిక్సెల్ మాక్రో లెన్స్‌తో ట్రిపుల్ కెమెరా సెటప్ ఉంది. సెల్ఫీల కోసం ముందువైపు 50 మెగాపిక్సెల్ కెమెరాను అందించారు. 5,500 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 45 ఎంఏహెచ్ బ్యాటరీని ఇందులో అందించారు.రెడ్‌మీ నోట్ 14 ప్రో ప్లస్ ఫీచర్లుఫ్లాగ్ షిప్ ఫీచర్లతో వస్తున్న ఈ హైఎండ్ మోడల్ ఈ సిరీస్‌లో హీరో అని చెప్పవచ్చు. రెడ్‌మీ నోట్ 14 ప్రో ప్లస్‌లో 6.67 అంగుళాల 1.5కే కర్వ్డ్ అమోఎల్ఈడీ డిస్‌ప్లే ఉంది. ఇందులో క్వాల్ కాం స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 చిప్‌సెట్‌ను అందించారు. నోట్ 14 ప్రో ప్లస్‌లో ట్రిపుల్ రియర్ సిస్టమ్, 50 మెగాపిక్సెల్ ప్రైమరీ సెన్సార్, 8 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్, 50 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ ఉన్నాయి. ప్రోలెవల్ సెల్ఫీలు, మంచి వీడియో కాల్ క్వాలిటీ కోసం 20 మెగాపిక్సెల్ ఫ్రంట్ ఫేసింగ్ కెమెరా ఉంది. 90వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ చేసే 6,200 ఎంఏహెచ్ భారీ బ్యాటరీని ఇందులో అందించారు.



## పది పాసైన మహిళలకు డబ్బులు సంపాదించే అవకాశం.. ఎల్ఐసీ బీమా సఖీ!

గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఎల్ఐసీ బీమా సఖీ యోజనను ప్రారంభించారు. బీమా సఖీ యోజన కోసం మ్మొదట 1 లక్ష మంది మహిళలకు ఎల్ఐసీ ఏజెంట్లుగా పనిచేయడానికి శిక్షణ ఇస్తారు. ఇంతకీ కొత్త ప్లాన్ ఏంటి? దీని వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? అర్హతలు ఏమిటి? చూద్దాం..లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తన పథకం ద్వారా గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఉంది. ఈ బీమా సఖీ పథకంలో పనిచేసే వారిని ఏజెంట్లు, బీమా సఖీలు అంటారు.బీమా సఖీ యోజన ప్రారంభోత్సవ కార్యక్రమం డిసెంబర్ 9న హర్యానాలోని పానిపట్‌లో జరిగింది. ఈ పథకం ద్వారా మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో మ్మొదలైంది. గ్రామీణ మహిళలకు ఈ పథకం ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయి.బీమా సఖీ యోజన 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల 10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళల కోసం రూపొందించారు. ఈ పథకం కింద మహిళలకు మూడేళ్లపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. మూడేళ్లపాటు స్టైఫండ్ కూడా అందిస్తారు. శిక్షణ పూర్తయిన తర్వాత మహిళలు ఎల్ఐసీ ఏజెంట్లుగా పనిచేయడానికి అర్హులుగా పరిగణిస్తారు. ఇది మాత్రమే కాదు గ్రాడ్యుయేట్ స్థాయి బీమా సఖీలు ఎల్ఐసీలో డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా కూడా అవకాశం పొందుతారు.ఈ పథకానికి ఎంపికైన మహిళలకు మొదటి సంవత్సరం ప్రతి నెలా రూ.7,000 అందజేస్తారు. రెండో సంవత్సరంలో ఈ మొత్తాన్ని రూ.6000 వస్తుంది. మూడో సంవత్సరంలో ప్రతినెలా రూ.5వేలు ఇస్తారు. తమ లక్ష్యాలను పూర్తి చేసిన వారికి ప్రత్యేక కమీషన్ కూడా దక్కుతుంది. ఈ పథకంలో మొదటి దశలో 35 వేల మంది మహిళలకు బీమా ఏజెంట్లుగా ఉపాధి కల్పించనున్నారు. ఆ తర్వాత మరో 50 వేల మంది మహిళలకు పథకం లబ్ధి చేకూరనుంది.బీమా ఏజెంట్లుగా పని చేస్తున్నప్పుడు గ్రామీణ మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి బీమా సఖి యోజన ఈ పథకాన్ని అభివృద్ధి చేసింది. ఈ పథకం కమీషన్ ఆధారిత ప్రోత్సాహకాలతో పాటు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుంది. మరిన్ని వివరాల కోసం ఎల్ఐసీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఎవరు అర్హులుఈ పథకం కోసం వయోపరిమితి 18 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీసం 10వ తరగతి పూర్తి చేసి ఉండాలి.గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నారు.గ్రామీణ మహిళలకు బీమా ఏజెంట్లుగా వృత్తిపరమైన అవకాశాలను అందించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ పథకం లక్ష్యం.



## మొహమ్మద్ షమీ ఆల్‌రౌండ్ షో.. క్వార్టర్ ఫైనల్లోకి బెంగాల్



**బెంగుళూరు:** సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టోర్నీలో భాగంగా ఇవాళ చండీఘడ్‌తో జరిగిన మ్యాచ్‌లో మొహమ్మద్ షమీ ఆల్‌రౌండ్ ప్రదర్శన ఇచ్చాడు. తొలుత బ్యాటింగ్‌లో 17 బంతుల్లో 32 రన్స్ స్కోర్ చేశాడు. ఆ తర్వాత 4 ఓవర్లలో అతను 13 డాట్ బాల్స్ వేశడు. థ్రిల్లింగ్‌గా సాగిన మ్యాచ్‌లో బెంగాల్ 4 రన్స్ తేడాతో విజయం సాధించింది. 34 ఏళ్ల షమీ ఎస్ఎంఏటీ టీ20 టోర్నీలో 8వ మ్యాచ్ ఆడాడు. అతను ఫుల్ కోటా బౌలింగ్ చేశాడు.ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటున్న షమీ.. ప్రస్తుతం ఆ టోర్నీలో మెరుగ్గా రాణిస్తున్నాడు. సందీప్ శర్మ వేసిన ఫైనల్ ఓవర్‌లో అతను 19 రన్స్ రాబట్టాడు. నిర్ణీత ఓవర్లలో బెంగాల్ 9 వికెట్ల నష్టానికి 159 రన్స్ చేసింది. 114 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన దశలో షమీ తన బ్యాట్‌తో పవర్ షాట్లు కురిపించాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తల నుంచి కాలి వరకూ మొత్తం బంగారమే.. శోభిత బ్రైడల్ లుక్..

అక్కినేని నాగచైతన్య శోభిత ధూళిపాళ్ల వివాహం గత వారం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెట్‌లో ఈ జంట వివాహ బంధంతో ఒక్కటైంది. గ్రాండ్ వెడ్డింగ్‌కు సంబంధించిన ఫొటోలు సైతం ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇక పెళ్లి వేడుకలో శోభిత ధరించిన నగలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వేడుకల్లో భాగంగా శోభిత ధరించినవన్నీ నిజమైన బంగారు ఆభరణాలే అట తల నుంచి కాలి వరకూ ఆమె వేసుకున్న ప్రతి నగా స్వచ్ఛమైన బంగారమే అని తెలిసింది. తలకు కట్టుకున్న




సంప్రదాయ బాసింగం నుంచి వడ్డాణం, ముక్కెర, చేతి

వంకీలు, గాజులు, మీనాకారి ఝుంకాలు, ఉంగరాల దాకా.. ఇలా ప్రతి ఒక్కటీ రూబీ, బంగారం, డైమండ్స్‌తో ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్నట్లు తెలిసింది.పెళ్లిలో శోభిత ధరించి ఆభరణాలు.. దర్శకుడు మణిరత్నం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'పొన్నియిన్ సెల్వన్: చిత్రంలోని ఐశ్వర్య రాయ్, త్రిష ధరించిన నగలను గుర్తు చేస్తాయి. జీవితాంతం గుర్తుండిపోయేలా తన పెళ్లి ఆభరణాలను ప్రత్యేకంగా తయారు చేయించుకున్నట్లు తెలిసింది. ఇక తన జడను సౌత్ ఇండియన్ బ్రైడల్ ఆభరణాలతో అలంకరించుకుంది. తన బ్రైడల్ లుక్‌కు సంబంధించిన ఫొటోలను శోభిత సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.

# నాలుగు రోజుల్లో రూ.829 కోట్లు..

## బాక్సాఫీస్‌పై 'పుష్పరాజ్' విధ్వంసం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పుష్ప ది రూల్' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది. ఈ సందర్భంగా నాలుగో రోజు కలెక్షన్స్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చింది చిత్రబృందం.'పుష్ప ది రూల్'ప్రపంచవ్యాప్తంగా మొదటిరోజు రూ.294 కోట్ల వసూళ్లు రాబట్టిందని మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. రెండో రోజు ఏకంగా రూ.155 కోట్ల వసూళ్లను సాధించింది. దీంతో రెండు రోజుల్లో రూ.449 కోట్ల కలెక్షన్స్ సాధించింది ఈ చిత్రం. అయితే మూడో రోజు శనివారం కావడంతో రూ.172 కోట్ల వసూళ్లను రాబట్టగా.. 3 రోజులకు కలిపి రూ.621 కోట్ల వసూళ్లను



సాధించింది. తాజాగా ఆదివారం నాడు సునామీ సృష్టించింది ఈ చిత్రం నాలుగో రోజు ఏకంగా.. 208 కలెక్షన్స్ రాబట్టి

మొత్తం ఇప్పటివరకు రూ.829 కోట్ల వసూళ్లను సాధించింది. మరో రెండు రోజుల్లో ఈ చిత్రం రూ.1000 కోట్లు క్రాస్ చేస్తుందని ట్రేడ్ వర్గాల అంచనా.ఇదిలావుంటే నార్త్‌లో కూడా తన సత్తా చూపిస్తున్నాడు పుష్ప రాజ్. మొదటి రోజు హిందీలో రూ.72 కోట్ల కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.59 కోట్లు రాబట్టింది. ఇక మూడో రోజు అయితే ఏకంగా రూ.74 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో మొదటి రోజున సాధించిన రూ.72 కోట్ల కలెక్షన్లు అధిగమించి తన రికార్డును తానే తిరగరాశాడు అల్లు అర్జున్. అయితే ఆదివారం కూడా ఈ రికార్డులు బద్దలయ్యింది. ఆదివారం రోజున ఏకంగా రూ.86 కోట్ల వసూళ్లతో ప్రభంజనం సృష్టించాడు పుష్పరాజ్.

# ఓటీటీలోకి తెలుగులోనూ వచ్చిన జయం రవి తమిళ హిట్ కామెడీ మూవీ.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

తమిళంలో అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా రిలీజైన మూవీ బ్రదర్. జయం రవి నటించిన ఈ సినిమా థియేటర్లలో డిజాస్టర్ గా మిగిలిపోయింది. తర్వాత ఈ సినిమాను తెలుగులోనూ రిలీజ్ చేయాలని భావించారు. అయితే ఇప్పుడీ మూవీ తెలుగు వెర్షన్ నేరుగా ఓటీటీలోకే వచ్చేసింది. మరి ఈ కామెడీ డ్రామాను ఎక్కడ చూడాలో తెలుసుకోండి.బ్రదర్ ఓటీటీ స్ట్రీమింగ్ జయం రవి నటించిన బ్రదర్ మూవీ నవంబర్ 29 నుంచే జీ5 ఓటీటీలోకి స్ట్రీమింగ్ కు వచ్చింది. అయితే కేవలం తమిళ ఆడియోతోనే ఇన్నాళ్లూ అందుబాటులో ఉంది. తాజాగా తెలుగులోనూ ఈ సినిమాను తీసుకురావడం విశేషం.అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా రిలీజైన ఈ సినిమాకు మిక్స్‌డ్ రివ్యూలు వచ్చాయి. అందులో చాలా వరకు నెగటివ్ ఉండటంతో బాక్సాఫీస్ దగ్గర పెద్దగా సక్సెస్ కాలేదు. దీంతో నెల రోజుల్లోపే ఓటీటీలోకి తీసుకొచ్చారు.బ్రదర్ మూవీ స్టోరీ ఏంటంటే?జయం రవి కెరీర్లో 30వ సినిమాగా ఈ బ్రదర్ తెరకెక్కింది. ఎం. రాజేష్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో అతని సరసన ప్రియాంకా మోహన్ నటించింది. హ్యారిస్ జైరాజ్ మ్యూజిక్ అందించిన ఈ సినిమా పాటలు ప్రేక్షకులను అలరించినా.. మూవీ మాత్రం



ఆకట్టుకోలేకపోయింది. జయం రవి, ప్రియాంకా మోహన్ నటనకు మంచి మార్కులే పడినా.. స్టోరీ, స్క్రీన్‌ప్లే విషయంలోనే నెగటివ్ రివ్యూలు వచ్చాయి.లా కాలేజీని మధ్యలోనే వదిలేసి.. ప్రతి విషయంలోనూ న్యాయం కోసం ఫైట్ చేసే కార్తీక్ అనే యువకుడి చుట్టూ తిరిగే కథే ఈ బ్రదర్ మూవీ. అతని వల్ల తన పెద్దక్కతోపాటు కుటుంబం మొత్తం ఇబ్బందులు పడుతుంది. ఇందులో కార్తీక్ పాత్రలో జయం రవి బాగా నటించాడు. అయితే లాజిక్ పక్కన పెట్టి కేవలం నవ్వించడమే పనిగా పెట్టుకొని మూవీ తీసినట్లు అనిపిస్తుంది.ఫ్యామిలీ కథలతో స్టార్ హీరోలు సినిమాలు చేయడం లేదనే అపవాదను దూరం చేయాలని అనుకున్నాడు కోలీవుడ్ హీరో జయం రవి. ఐడియా బాగున్నా.. ఆచరణలో మాత్రం బ్రదర్ తేడా కొట్టేసింది. ఫ్యామిలీ డ్రామా సినిమాల్లో కథ కంటే పాత్రల మధ్య ఎమోషన్‌ను బాగా రక్తికట్టాలి. ఆడియెన్స్ తమను తామూ కథ, పాత్రల్లో ఊహించుకునేంతగా డ్రామాను పండించేలా సన్నివేశాలు రాసుకోవాలి. అప్పుడే ఈ కుటుంబ కథలు వర్కవుట్ అవుతాయి.బ్రదర్‌లో అలాంటి మ్యాజిక్ ఎక్కడ కనిపించదు. అరే ఇది భలే ఉందే అని అనుకునే సీన్ ఒక్కటి కూడా దర్శకుడు రాసుకోలేకపోయాడు. సినిమా మొత్తం ఆర్టిఫీషియల్ సీన్స్‌తో డైలీ సీరియల్‌ను తలపిస్తుంది. బ్రదర్ ఔట్‌డేటెట్ ఫ్యామిలీ డ్రామా మూవీ. డైలీ సీరియల్‌ను తలపించే ఎమోషన్స్, సీన్స్‌తో ఓపికకు పరీక్షగా నిలుస్తుంది.


# జానీ మాస్టర్‌కు బిగ్ షాక్.. డ్యాన్సర్ అసోసియేషన్ నుంచి తొలగింపు.!



లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన ప్రముఖ టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బిగ్ షాక్ తగిలింది. జానీను డ్యాన్సర్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నుంచి శాశ్వతంగా తొలగించినట్లు తెలుస్తుంది. తన మీద లైంగిక వేధింపుల ఆరోపణలు రానంతవరకు డ్యాన్సర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్ కొనసాగుతూ వచ్చాడు.

ఎప్పుడైతే అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌ని లైంగికంగా వేధించాడనే ఆరోపణలు వచ్చాయో అప్పుడే ఆ పదవి నుంచి తొలగించాలని అసోసియేషన్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తాజాగా ఆదివారం అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా.. జోసెఫ్ ప్రకాశ్ విజయం సాధించారు. భారీ మెజారిటీతో విజయం సాధించిన ప్రకాష్ డ్యాన్సర్స్ అసోసియేషన్ కు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఇది అయిదోసారి. ఇక కొత్త పాలక వర్గం ఎన్నుకున్న అనంతరం జానీని తొలగించరాని తెలుస్తుంది.

# క్రేజీ వార్త చెప్పిన రణ్‌బీర్‌కపూర్.. అప్పుడే యానిమల్ 3పై క్లారిటీ..!



తక్కువ టైంలోనే ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో డైరెక్టర్‌గా సూపర్ క్రేజ్‌తోపాటు కోట్లాదిమంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న టాలీవుడ్ దర్శకుల్లో టాప్‌లో ఉంటాడు సందీప్ రెడ్డి వంగా అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ సినిమాలతో బాక్సాఫీస్ రికార్డ్ బద్దలు కొట్టిన సందీప్ రెడ్డి వంగా బీటౌన్ యాక్టర్ రణ్‌బీర్ కపూర్ యానిమల్ సీక్వెల్ యానిమల్ పార్క్ కూడా చేయబోతున్నాడని తెలిసిందే.ఈ ఫ్రాంఛైజీలో మూడో పార్టు కూడా ఉండబోతుందన్న వార్త ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. సీక్వెల్ 2027లో మొదలవుతుందని చెప్పిన రణ్ బీర్ కపూర్ .. ఆ తర్వాత యానిమల్ 3కు సంబంధించి ప్రొడక్షన్ పనులు త్వరగా ప్రారంభించడంపై ఫోకస్ పెడతానని చెప్పాడు. థర్డ్ పార్ట్ చేయాలనే ఆలోచన మొదటి నుండే ఉందని.. యానిమల్ విజయం సాధించడంతో అది ధృడమైన నిర్ణయంగా మారిందని చెప్పుకొచ్చాడు రణ్‌బీర్‌కపూర్.సందీప్ రెడ్డి వంగాను ఒరిజినల్ డైరెక్టర్‌గా సంబోధించే రణ్‌బీర్.. ఈ క్రేజీ డైరెక్టర్‌తో ఫ్రాంఛైజీ సినిమాలు చేయడంపై ఉన్నాడు.

# ఏఆర్ రెహమాన్ ఔట్.. సూర్య 45 టీంలోకి యువ కంపోజర్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. కార్తీక్ సుబ్బరాజు డైరెక్షన్‌లో నటిస్తోన్న సూర్య 44 షూటింగ్ దశలో ఉంది. కాగా మరోవైపు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో సూర్య 45 కూడా చేస్తున్నాడు. సూర్య చేతిలో గొడ్డలి పట్టుకున్న ఫ్రీ లుక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు పెంచుతోంది.కాగా ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే మేకర్స్ ఏఆర్ రెహమాన్ ప్లేస్‌లో యువ కంపోజర్ సాయి అభ్యాంకర్‌ను తీసుకొచ్చారు. %ఖుఎష్ట్రఅ




నావతీు% ఆల్బమ్‌తో పాపులర్ అయిన సాయి అభ్యాంకర్ మరి సూర్యకు ఎలాంటి సాంగ్స్ అందిస్తాడన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఈ చిత్రానికి పాపులర్ సినిమాటోగ్రఫర్ జీకే విష్ణు పనిచేయబోతున్నాడు. ఈ రెండు అప్‌డేట్స్‌తో అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది సూర్య టీం.ఆర్జే బాలాజీ అండ్ టీం ఇటీవలే కోయంబత్తూరు అగ్రికల్చర్ కాలేజీలో షూటింగ్ సెట్ వర్క్ పనులకు సంబంధించిన విజువల్స్, స్టిల్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో చెన్నై సుందరి త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సూర్య 45 స్క్రిప్ట్‌లోని కోర్ ఇచ్చేశాడు.

# పుష్ప 2 సక్సెస్.. అల్లు అర్జున్‌ను చిరంజీవి విష్ చేశాడా..?



అల్లు అర్జున్ –సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం.. అన్ని స్క్రీన్లలో సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి అల్లు అర్జున్‌కు శుభాకాంక్షలు తెలియజేశాడంటూ ఓ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. బన్నీకి చిరంజీవి, సురేఖ దంపతులు స్వీట్ తినిపించి సక్సెస్‌ను సెలబ్రేట్ చేశారు. అయితే నెటిజన్లు షేర్ చేస్తున్న ఈ ఫొటో తాజాది కాదు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861